THE ANDHRA PATRIKA - MADRAS.

6 పేజీలు వెల 1 అణా.

...లలలో కూడ విద్యాధ్యయన వ్యవధి ...ంచడం మంచిది · గిరిగారి సూచన
—6 వ పేజీ

ఆంధ్రపత్రిక

1957 లోగానే భూసమస్య శాంతియుత పరిష్కారం: జయప్రకాశ్ విశ్వాసం
—5 వ పేజీ

M 1118 సంపుటం 40 సంచిక 154 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO గురువారము 3-9-1953

ప్రతి వరదనుబట్టి గోదావరికట్టను ఎత్తు చేయడం అవసరం

...ంధ్రరాష్ట్రమునిసిపాల్టీలలో ...పవనాల స్వాధీనానికి ...త్యేక ఆర్డినెన్సు అమలు

మదరాసు, సెప్టెంబరు 1 ఆంధ్రరాష్ట్రం నిర్మాణం ...త్యవర్భమున ఆంధ్రప్రాంతంలోని కొన్ని మునిసిపాలిటీలలో ...ములను స్వాధీనపరచుకొనుటకు వీలుగ మదరాసు ...ప్రభుత్వం ఆగస్టు 30 తేదీన ఒక ఆర్డినెన్సు జారీచేసినట్లు ...ళ్ళ పోర్టు సెయింట్ జార్జ్ అసాధారణ గెజెటులో ప్రక ...ంది.

కర్నూలు, నంద్యాల మునిసిపాలిటీలలో వెంటనే అమల్లోకివచ్చే ఈ ఆర్డినెన్సుక్రింద ఇంటి యజమానులు, అధికార్లు ఒప్పందమునకు వచ్చే అద్దె చెల్లించి ఖాళీగవున్న ఇళ్ళను, ఖాళీగ లేని ఇళ్ళను స్వాధీనము చేసుకోవచ్చును

ఒప్పందం కుదరని సందర్భములలో జిలాముఖులు నిర్ణయించే సరసమైన అద్దె చెల్లించుటకు ఆర్డినెన్సులో వీలు కల్పించబడింది. అయితే సరసమైన అద్దె స్వాధీనం చేసుకొనుటకు పూర్వం అద్దెకు ఇంటికి 12 నెలలగ చెల్లిస్తున్న అద్దెకు సగటు అద్దెగను, అద్దెకు ఇవ్వకుండావున్న ఇంటికి మదరాసు ఇళ్లి అద్దె బట్టముక్రింది నిర్ణయించే సరసమైన అద్దెకు 1½ రెటుగను వుండాలి

స్వాధీనం చేయాలనే వుత్తర్వు జారీ చేసిన దరిమిల్లా ఇంటిని స్వాధీనం చేయాలి అయితే వ్యవధి మూడు నెలలకు తక్కువ వుండకూడదు

అయితే స్వాధీనం ఒక సంవత్సరానికి మించకూడదు. ఇంటి యజమాని విన్నపంతో నిమిత్తంలేకుండా ఇంటికి మరమ్మత్తులు, మరమ్మత్తు చేయుటకు కూడా ఆర్డినెన్సులో అవకాశం కల్పించబడింది

కర్నూలు, నంద్యాల మునిసిపాలిటీలలో తక్షణం, ఆంధ్రప్రాంతంలోని ఇతర మునిసిపాలిటీలలో గెజెటు ప్రకటించినప్పుడు అమల్లోకి వచ్చే ఈ ఆర్డినెన్సులో ఇంకా ఇల్లావుంది

మునిసిపలు ఏరియాలో ఒక ఇంటి యజమానికి చాల ఇళ్లు వున్నప్పుడు వారు వుండుటకు, వారి వ్యాపారము నకుగాను ఒకటి రెండు ఇళ్లను వదిలి మిగిలినవాని నిరాకరించినప్పుడు మరమ్మత్తు కు నోటీసు ఇచ్చి స్వాధీనము చేసుకోవచ్చును క్లాజు 4 (1) లో వుంది

క్లాజు 4 (2) నమసరించి ఒక ఇంటిలో ఒక భాగంలో వుంటున్నవారిని ఇలాంటి ప్రభుత్వానికి అవసరమని అధికారి భావించిన యెడల మరో ఇంటిలో నివసతి చూపించి ప్రాతిపూర్వకమైన నోటీసు జారీచేసి యజమాని చేతి ఖాళీ చేయించవచ్చును

క్లాజు 4 పబ్ క్లాజు (ఎ) క్రింద ఒక ఇల్లు యజమాని క్రింద మరొక ఇల్లు అద్దెకు ఇవ్వబడ్డప్పుడు యజమాని వున్న ఇల్లు స్వాధీనం చేసుకొనుట అవసరమని అధికారి భావించినప్పుడు యజమానికి అద్దెకున్నవారికి నోటీసు ఇచ్చి అద్దెకున్నవారికి మరొక ఇంట్లో వసతి చూపించి యజమానికి అద్దెకు ఇచ్చిన యింటిని కేటాయించి ఆయన వుంటున్న ఇంటిని స్వాధీనం చేసుకోవచ్చును

ఒక ఇంట్లో అద్దెకు వుంటున్నవారిని, యజమానికి, అద్దెకున్నవారికి ప్రాతిపూర్వకంగా నోటీసు యిచ్చి ఇంటిని స్వాధీనం చేసుకొని అద్దెకు వుంటున్నవానికి మరొక ఇంటిని కేటాయించవచ్చునని క్లాజు 4 పబ్ క్లాజు (4) లో వుంది.

పబ్ క్లాజు (5) నమసరించి స్వాధీనం చేసుకొన్న ఇంటిని కేటాయించబడినవారు అధికారి నిర్ణయించిన మరమ్మతులకు లోబడి ప్రవేశించాల్సి వుంది

స్వాధీనం చేసుకొనే విధానమునకు సంబంధించిన క్లాజు 5 నమసరించి రిక్విజిషన్ వుత్తర్వు (ఎ) వుత్తర్వు వస్తులను యజమాని లేక అద్దెకు తీసుకున్నవారికి అందజేయుట ద్వారాగాను, లేదా అట్టా ఇవ్వటానికి వ్యాంకెనిచ్చి ఎడిల వుత్తర్వు కాపీని బయట తలుపుకు గాని, మరి యితర కనబడే చోటగాని అంటించడం ద్వారాగాను (బి) రిక్విజిషన్ వుత్తర్వును రిజిస్టరు పోస్టు ద్వారా యజమానికి గాని అద్దెకున్నవారికి గాని తపాలు ద్వారానూ జారీ చేయవచ్చును పబ్ క్లాజు (2) నమసరించి రిక్విజిషన్ వుత్తర్వు, ఇరు వుత్తర్వు వస్తులను రిజిస్టర్ చేసి వారికి యజమాని చేతి ఖాళీ చేయించవచ్చును

క్లాజు 6 నమసరించి రిక్విజిషన్ వుత్తర్వు (ఎ) స్వాధీనము చేసుకొనే కాలము పంపత్సరానికి మించదని (బి) ఇంటిని ఏ అధికారి స్వాధీనం చేయవలసింది (సి) నోటీసు జారీ చేసిన తరువాత మూడు రోజులకుపైగా ఏ తేదీన స్వాధీనం చేయవలసింది స్పష్టం చేయాలని వుంది.

క్లాజు - పబ్ క్లాజు (1) నమసరించి రిక్విజిషన్ వుత్తర్వు జారీచేసినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం యజమాని క్రింద అద్దెకువున్నట్లుగా భావించబడి అర్డినెన్సులో భిన్నంగావుంటే తప్ప మిగిలిన అధికారాలు బాధ్యతలు 1882 సంవత్సరపు ఆస్తి బదిలాయింపు (1882 సంవత్సరపు కేంద్ర చట్టం IV) చటం నమసరించి వుంటాయి పబ్ క్లాజు (2) కెక్కు 5 6 పబ్ క్లాజు (సి) క్రింద ఉదహరించిన తేదీనుండి స్వాధీనంలో వున్నంతకాలము స్వాధీనపు అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుంది పబ్ క్లాజు (3) నమసరించి స్వాధీనం చేసుకున్న భవనంలో వుంటున్నవారు రిక్విజిషన్ వుత్తర్వులో నిర్దేశించిన తేదీలోగ అధికారి మీద గడపబడిన ఉద్యోగికి అప్పగించాలి లేనిపక్షాన అధికారులు తాళాలు బలవంతగా తీసుకొనుటకు అధికారం కలదు

గొట్టి ఇంటిని స్వాధీనం చేసుకొనవచ్చును అవసరమైతే ఖాళీ చేయుటకు నిరాకరించినవారిని తొలగించుటకు పోలీసును ఉపయోగించి ఆటంకమును, ప్రతిఘటనను తీసివేసి ప్రవేశించవచ్చును

క్లాజు 7 పబ్ క్లాజు (4) నమసరించి స్వాధీనం చేసుకున్న ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం యజమాని అధికారి కలిసి వస్తుకున్న మొత్తమునుగాని లేదా కక్షన్ కింద నిర్ణయించబడిన సరసమైన మొత్తముగాని అద్దెక్రింద తమ అధికారిద్వారా యజమానికి చెల్లిస్తుంది

కక్షన్ స్థాయమైన అద్దె నిర్ణయానికి సంబంధించింది పబ్ క్లాజు (1) క్రింద స్వాధీనం చేసుకున్న కొలమునకు సరసమైన అద్దెను నిర్ణయించగోరుతూ ఇంటి యజమానిగాని ప్రభుత్వాధికారిగాని స్వాధీనం చేసుకున్న భవనం వున్న మునిసిపాలిటీపై అధికారం కలిగించిన జిల్లా న్యాయస్థానమునగవుండాలనిఅందులో (ఎ) స్వాధీనము చేసుకొనే కాలము పంపత్సరానికి మించదని (బి) ఇంటిని ఏ అధికారి స్వాధీనం చేయవలసింది (సి) నోటీసు జారీ చేసిన తరువాత మూడు రోజులకుపైగా ఏ తేదీన స్వాధీనం చేయవలసింది స్పష్టం చేయాలని వుంది.

క్లాజు - పబ్ క్లాజు (1) నమసరించి రిక్విజిషన్ వుత్తర్వు జారీచేసినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వం యజమాని క్రింద అద్దెకువున్నట్లుగా భావించబడి అర్డినెన్సులో భిన్నంగావుంటే తప్ప మిగిలిన అధికారాలు బాధ్యతలు 1882 సంవత్సరపు ఆస్తి బదిలాయింపు (1882 సంవత్సరపు కేంద్ర చట్టం IV) చటం నమసరించి వుంటాయి పబ్ క్లాజు (2) కెక్కు 5 6 పబ్ క్లాజు (సి) క్రింద ఉదహరించిన తేదీనుండి స్వాధీనంలో వున్నంతకాలము స్వాధీనపు అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుంటుంది పబ్ క్లాజు (3) నమసరించి స్వాధీనం చేసుకున్న భవనంలో వుంటున్నవారు రిక్విజిషన్ వుత్తర్వులో నిర్దేశించిన తేదీలోగ అధికారి మీద గడపబడిన ఉద్యోగికి అప్పగించాలి లేనిపక్షాన అధికారులు తాళాలు బలవంతగా తీసుకొనుటకు అధికారం కలదు

క్లాజు 7 పబ్ క్లాజు (4) నమసరించి స్వాధీనం చేసుకున్న ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం యజమాని అధికారి కలిసి వస్తుకున్న మొత్తమునుగాని లేదా కక్షన్ కింద నిర్ణయించబడిన సరసమైన మొత్తముగాని అద్దెక్రింద తమ అధికారిద్వారా యజమానికి చెల్లిస్తుంది

కక్షన్ స్థాయమైన అద్దె నిర్ణయానికి సంబంధించింది పబ్ క్లాజు (1) క్రింద స్వాధీనం చేసుకున్న కొలమునకు సరసమైన అద్దెను నిర్ణయించగోరుతూ ఇంటి యజమానిగాని ప్రభుత్వాధికారిగాని స్వాధీనం చేసుకున్న భవనం వున్న మునిసిపాలిటీపై అధికారం కలిగించిన జిల్లా

(2 వ పేజీ చూడుడు)

చీఫ్ ఇంజనీరు సూచనను ముందు ఏర్పడే ప్రభుత్వం అమలు చేయాలని పబ్లిక్ వర్క్స్ మంత్రి ప్రకటన

మామూలు కార్యక్రమం క్రింద గండ్ల మరమ్మతు

మద్రాసు, సెప్టెంబరు 2 "గోదావరి వరద కట్ట ఇప్పుడు వచ్చిన వరదను బట్టి ఎత్తు చెయ్యాలని చీఫ్ ఇంజనీరు సూచించారు అది ముందు ప్రభుత్వం చెయ్యవలసి ఉంటుంది. పడ్డగండ్లు అన్నీ మామూలు మరమ్మతుల క్రిందే భావించి పూర్తి చేయబడుతున్నవి" అని మద్రాసు పబ్లిక్ వర్క్స్ మంత్రి నారు రంగారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు

మంత్రి ఎం ఎ మాణిక్యవేలు నాయకర్ గారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు తంటలు బాగా పడ్డవాయని ప్రాథమిక నివేదిక వచ్చిన దనీ రెవిన్యూబోర్డు మెంబరు పర్యటించివచ్చారు పూర్తివివరాలు తెలియగలవన్నారు.

భద్రాచలం, అమలాపురం తాలూకాల్లో భోజనవసతి

భద్రాచలం, అమలాపురం తాలూకాల్లో వేదలకు భోజనవసతులు అవసరమైనంతకాలం జరుగుతూనే ఉంటాయని మద్రాసుప్రభుత్వ రెవిన్యూ మంత్రి నారు రంగారెడ్డిగారు ఇవాళ పత్రికా ప్రతినిధులతో చెప్పారు

హైదరాబాద్ ముఖ్యమంత్రి వరంగల్ జిల్లా పర్యటన

కొత్తగూడెం, సెప్టెంబరు 1 వరంగల్లు జిల్లాలో 8 రోజుల పర్యటన తలపెట్టుకొని వచ్చిన హైదరాబాదు ముఖ్య మంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు నిన్నటిదినం ఈ హైదరాబాదు వైపున వరద దెబ్బ బాగా తిన్నటువంటి బూర్గంపాడు, దమ్మచెర్ల, రామనీంగారం, కుకునూరు గ్రామాలకు వెళ్లి చూచి వచ్చారు ఆయనవెంట జిల్లాకలెక్టరు శ్రీ కృష్ణస్వామిఅయ్యంగారు, పోలీసు సూపరింటెండెంట్లు జాయర్ క్యామలగాను కృష్ణస్వామిగార్లూ, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యదర్శులు బొమ్మకంటి సత్యనారాయణ, కొలిపాక కృష్ణారావుగార్లూ, అశ్వారావుపేట యం యల్ ఏ రామకృష్ణరావుగారు, ఇంకా ఇతర అధికార అనధికార ప్రముఖులూ కూడ వెళ్ళారు

ముందు ముందు ఇటువంటి వరదల బాధలేకుండా, 160 హరిజనకుటుంబాల పునరావాసానికి సరిపడేటట్లు, ఒక ఎత్తయినచోట కట్టదలచుకొన్న 'గౌతమీపురం' అనే గ్రామానికి ముఖ్యమంత్రి రామకృష్ణరావుగారు బూర్గంపాడు వద్ద శంకుస్థాపన చేశారు. ఈ పరిశీలనాత్రిగ్రామానికి ప్రభుత్వం 18 ఎకరాల భూమి మంజూరు చేశారు.

బూర్గంపాడు తాలూకా కాంగ్రెసు సమర్పించిన విజ్ఞాపన పత్రానికి సమాధానమిస్తూ, కటుకుడ్డు, ఆహార ధాన్యం, కలప, మందులు వగైరా సరఫరాలాంటి అవసర సహాయ కార్యాలు తమ ప్రభుత్వం వారు ఏ విధంగా అరంభించారనీ నిజంగా అవసరమున్న వారికి తక్కువ బుణంగా కూడ ఆహార ధాన్య మిస్తారనీ, సుమారు 10 గ్రామాలను వెంటనే ఎత్తు స్థలాలకు తీసుకువెళ్లి పునరావాస కల్పన చేయదలచుకొన్నారనీ, అయితే ప్రభుత్వంవారు ప్రతి కుటుంబానికీ వేలాది రూపాయల బుణం ఇవ్వజాలరనీ రామకృష్ణరావుగారు చెప్పారు వ్యవసాయ దార్లకు వరి విత్తనాలు ఇవ్వడానికీ, ఇటీవల జరిగిన వరద సహాయ సేకరణ వేళంలో నిశ్చయింపబడిందనీ, భాగా అవసరమున్నవారికి 500 బస్తాల దాకా వితరణం గింజలు ఇవ్వడానికి వ్యవసాయ శాఖలకు ఉత్తరువులు వెళ్లాయనీ రామకృష్ణరావుగారు తెలియజేశారు ఉచిత ధాన్య సరఫరాలను, అవసరమని పించే పక్షంలో ముఖ్యంగా కోయవారికి ఇంకా ఒకటి రెండు వారాలు కొనసాగించగలమని కూడ ఆయన అన్నారు కన్నెరీ సానిపంతెన విషయం ప్రస్తావిస్తూ, ప్రభుత్వం వారు దాని మట్టాన్ని పెంచవలెనని అభిప్రాయపడుతున్నట్లూ, అందుకు సంబంధించిన సూచనలు ఆలోచనలో ఉన్నట్లూ, కిన్నెరసానిపద్దు ఒకలాంటి కూడ సిద్ధంగా పెట్టదలచినట్లూ చెప్పారు. కిన్నెరసానిపద్దు విషయంకూడా యోచిస్తామన్నారు వ్యవసాయ దార్లకు రెండు ట్రాక్టరు సమకూర్చి పెట్టవలసింది గా జిలా అధికారులకు చెప్పారు పరిస్థితిని నిబ్బరంగా తిట్టుకొన్నంగుకు గ్రామస్థులనూ, తమ అధికారులనూ అభినందించారు

అటు తర్వాత ముఖ్య మంత్రి సీసులాంచి ఎక్కి సపరివారంగా దమ్మచెర్ల గ్రామానికి వెళ్లారు తక్కువ బుణంగా ఎడమ ఇప్పించమంటూ గ్రామస్థులు ముఖ్యమంత్రి కోరారు అలాగే చూస్తానని చెప్పి, తిక్కిన తమ అవసరాలను సమీపంలోని కేంద్రాల్లో తెచ్చుకొమ్మని ముఖ్యమంత్రి చెప్పారు స్వయంగా గుడ్డలూ, జొన్నలూ పంచిపెట్టారు

అక్కడినుంచి ఆయన రామనీంగారం, కుకునూరు, గ్రామాలు చూచుకొని, మద్రాసువైపున ఉన్న గొల్లగూడెం వెళ్లారు అక్కడి కొన్ని ఆపన్న, కుటుంబాలకు 115 రూపాయలు పంచిపెట్టారు 4 హరిజన కుటుంబాలకు చెరో 20 రూపాయలు ఇచ్చారు 2 బస్తాల జొన్నలు కూడ పంచిపెట్టారు పులిరి పనులు చేయవద్దనీ నేద్యం పనిముట్లకై కలపకోసం వెళ్లవారిని అడ్డుపెట్టవద్దనీ ఆటవీశాఖవారికి వెంటనే ఉత్తరువులు వేశారు

ఆ ప్రాంతంలో సుమారు 14 చెరువులు తెగిపోయినట్లు, వాటిని త్వరగా మరమత్తు చేయించమనీ, ఈ చెరువుల కింద సుమారు 4000 ఎకరాల మేరపంట పూర్తిగా కొట్టుకొని పోయిందనీ కాంగ్రెసు అధ్యక్షుడు పింగళి తిరుపులరావుగారు ముఖ్యమంత్రికి తెలియజేశారు. పింగారెడ్డిపల్లి, అమ్మగానిపల్లి గ్రామాలు సంపూర్ణంగా తుడిచిపెట్టుకొనిపోయినట్లు కూడా ఆయన చెప్పారు అన్నారం గ్రామంలో 100 ఇండ్లు కూలిపోయాయి. ప్రజలు రెండురోజులపాటు దెబ్బతిన్న గ్రామాలన్నింటి మీదా కలిసి సుమారు 850 పసువులు వరదపాలైపోయాయి.

వరదలో చిక్కుకొని అల్లాడుతూవుండిన చాలా కుటుంబాలను తెప్పలంచిలో ఎక్కించుకొని, సురక్షిత స్థానాలకు చేర్చి కాపాడిన బ్రహ్మయ్య అనే ఒక కీములోంచి యజమానికి రామకృష్ణ రావుగారు వందరూపాయలు బహుమానంగా ఇచ్చారు అతని దియాళుత్వాన్నీ, ధైర్య సాహసాలనూ ప్రశంసించారు

రాత్రికి ముఖ్యమంత్రి భద్రాచలం చేరుకొని, కృష్ణజయంతి ఉత్సవంలో పాల్గొన్నారు ఉదయం పాత కొత్తగూడెంలో దేవుడాపండ్ హరిజన హాస్టలుకు శంకుస్థాపన చేశారు. (స్వ వి)

ఒరిస్సాముఖ్యమంత్రి ఎజ్జాప్తి

భువనేశ్వర్, సెప్టెంబరు 1 గోదావరి వరద బాధితుల సహాయార్థం విరివిగా విరాళాలివ్వాలని విజ్ఞప్తి చేసూ ఒరిస్సా ముఖ్యమంత్రి బిజు కృష్ణచౌదరి పెడోక ప్రకటన చేశారు

ఒరిస్సాలోకూడా అంత ఎక్కువగా కొనకపోయినా వరదలవల్ల కటకం, పూరీబాలాసూర్, ఢెంకనాల్ జోరాపుటి జిల్లాలు నష్టపడినవనీ అక్కడివారలకుకూడా సహాయం అవసరమనీ ఆయన కోరారు దేశంలోనూ, ఒరిస్సాలోనూగల ఉదారులంతా వెంటనే తమ విరాళాలను శ్రీ రాధానాథ్ రథ్ (ఆర్థికమంత్రి, కార్యదర్శి పమస్త్రీసహాయం భూభాగ్యసంఘం, కటకం) పేర వెంటనే పంపాలని ఆయన కోరారు.

కాకినాడలో సహాయం

గుడిసెకు రు. 30 లు

కాకినాడ, సెప్టెంబరు 2: కాకినాడ తాలూకాలో గోదావరి వరదబాధితులకు సహాయ కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్లేనని తెలియజేస్తోంది

ఆగస్టు 29 తేదీనుంచి, వరదబాధితులకు బియ్యం ఉచితంగా పంచిపెట్టడం నిలుపుచేయబడింది

విద్యార్థులు, కామకృష్ణ మిషన్ వారు, బాధితులకు వస్త్రాలు పంచిపెట్టారు.

వరదలో మునిగి ధ్వంసమైపోయిన 3500 పాకలకు, పాక ఒక్కంటికి 30/ ల చొప్పున ధన సహాయం యివ్వబడింది

పిలింకండి పూడ్చుతున్నారు ఇంజారంకాల్వ మరమ్మత్తు చేస్తున్నారు రోడ్లు మరమ్మతులుగూడా చురుకుగా సాగుతున్నవి

గ్రామాలలో విటమిన్ బిళ్ళలు పంచిపెడుతున్నారు.

అజ్మీర్ ప్రభుత్వ విరాళం

అజ్మీర్, సెప్టెంబరు 1 అజ్మీర్ ప్రభుత్వం ప్రధానమంత్రి విజ్ఞప్తిని పాటించి జాతీయ సహాయనిధికి రూ 20,000/ లు విరాళమిచ్చింది ఈ మొత్తాన్ని బీహార్, మద్రాసు, ఉత్తర ప్రదేశ్ లలో సహాయ కార్యాలకు వినియోగించాలని కోరింది

అశోకమెహతాతో పాటు వెయ్యిమందికి పైగా ప్రజాసోషలిస్టుల అరెస్టు

—బొంబాయిరాష్ట్రంలో భూమిసత్యాగ్రహం

సూరత్, సెప్టెంబరు 1: ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు అశోకమెహతా, బొంబాయి శాసనసభ్యుడు శ్రీ అబుల్ దేశాయ్, గుజరాత్ ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఈశ్వర్‌లాల్ దేశాయ్, శ్రీమతి సుముద్ దేశాయ్ ప్రభృతులతోసహా వెయ్యిమందికిపైగా సత్యాగ్రహులను బొంబాయి ప్రభుత్వం భూములను అక్రమంగా ఆక్రమించుకున్నట్లు, అల్లరి చేస్తున్నట్లు, ఘర్షణలకు దిగినట్లు, ఘర్షణలను ప్రోత్సహించినట్లు ఆరోపణలుచేసి అరెస్టు చేసింది. ఈ అరెస్టు చేయబడినవారిలో 97 మంది స్త్రీలుగూడా వున్నారు.

ప్రజాసోషలిస్టులు పూర్వం ప్రకటించి వున్నరీతిగా, శ్రీ అశోకమెహతా నాయకత్వాన, పర్వీతాలూకాలో భూమి సత్యాగ్రహాన్ని ప్రారంభించేసి, ఈ తాలూకాలో పరియాగ్రామానికి దగ్గరగా పడివున్న బంచరుభూములను అహోరాత్రాధ్యాలు పంటకు అనువుగా బాగాలిక్రిందకు తీసుకు రాకడానికి ప్రయత్నం చేశారు ఈ సత్యాగ్రహం పెరియదుమా గ్రామాల మధ్య జరిపింది. 160 మందికి పోలీసులు వెంటనాగా ఈ వెయ్యికి పైచిలుకు సత్యాగ్రహులు ఈ పొలాల్లో ప్రవేశించారు ఇరు జమీందారులకు చెందినట్టిది. ఈ సత్యాగ్రహాన్ని తూర్పానికి దాదాపు, 6 వేలమంది జనం, చుట్టుప్రక్కలనుంచి వచ్చారు కుమారాష్ట్ర సోషలిస్టుపార్టీకి కార్యదర్శి శ్రీ ఎస్ ఎం. గోరె, బొంబాయి అసెంబ్లీ కాంగ్రెస సభ్యులు శ్రీయుతులు భాగీరథ్ ఝా, కేర్లామోకల్ ప్రభృతి పెద్దలు వచ్చారు. ఈ సత్యాగ్రహం ప్రారంభిమైన రెండు గంటల అనంతరం ఈ వెయ్యిమందిపై చిలుకు సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేశారు.

ఈ సత్యాగ్రహంలో పాల్గొనడానికి రైతులు బాణాది జంత్రీలతో, శంఖాలను ఊదుకుంటూ, మోకాలిలోతు బురదనుగూడా గణించకుండా వచ్చారు. సూరత్ ప్రజాసోషలిస్టుపార్టీ, కిసాన్ పంచాయతీల ఆధ్వర్యాన ఈ సత్యాగ్రహం జరిగింది. ఈ సత్యాగ్రహంలో స్త్రీలజట్టును శ్రీమతి వాస్టేతిపరాఫ్, శ్రీమతి సుముద్ దేశాయ్‌లు, పురుషుల జట్టును శ్రీ అశోకమెహతా, శ్రీ ఉత్తంశాంలు నాయకత్వం వహించి నడిపించారు. ఈ సత్యాగ్రహంలో పాల్గొన్న స్త్రీలు 97మంది పురుషులు 957 మంది

ఈ సత్యాగ్రహానికి ఉపక్రమించుకు పూర్వం ఈతాలూకాలోని 81 గ్రామాలనుంచి వచ్చిన 7 వేలమంది రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీమెహతా ఈలా అన్నారు ఈ భూమిని ఆక్రమించుకోవాలన్నది ఈ సత్యాగ్రహం ఉద్దేశం గాదు, పంటకు పనికి వచ్చే కొలబీడు గా తడి వుంటే దాన్ని దున్ని ఆకలిని, నిరుద్యోగాన్ని రూపుమాపడానికి సహాయపడాలన్నదే మా ఆశయం అన్నారు ఇప్పుడు ప్రారంభం అవుతున్న ఈ పోరాటాన్ని తుదిదాకా కొనసాగించవలసిన బాధ్యత రైతులమీద వున్నదని, అందుకు వారు సిద్ధంగా వుండాలని విజ్ఞప్తి చేసారు. శ్రీ ఈశ్వర్ లాల్ దేశాయి మాట్లాడుతూ, సెప్టెంబరు 5-వ తేదీవారు మోటిపోడులో జరిగే సత్యాగ్రహంలో ధర్మపురం తాలూకా రైతులు 500 మంది పాల్గొనగల రని చెప్పి వెళ్లిపోయారు

నేరాలు చేసిన యుద్ధఖైదీల విడుదలకు కమ్యూనిస్టులసమ్మతి

ప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటన

టోక్యో, సెప్టెంబర్ 1: తమకు పట్టుబడ్డ కొరియా యుద్ధఖైదీలలో యుద్ధవిరమణకు ముందు, నేరాలు చేసినవారినికూడా కమ్యూనిస్టులు విడుదలచేస్తారని ప్యాంగ్యాంగ్ రేడియో నేడు ప్రకటించింది ఈ ఖయిదీలలో చాలామందిమీద నేర నిరూపణకూడ జరిగిందని ఆ ప్రకటన తెలియజేసింది

నేరాలుచేసిన ఖయిదీలపట్ల కమ్యూనిస్టులు ఈ విధంగా తమ వైఖరిలో మార్పుకొనటం ఇక్కడ సమితి పరిశీలనకు చాలా సంతృప్తిని కలిగించింది కొరియా రాజకీయ సమావేశంపై సమితి చేసిన నిర్ణయాన్నికూడ ఇట్లాగే వారు ఆమోదిస్తారన్న ఆశను సమితి ప్రతినిధివర్గాలు వెల్లడించారు

ఉత్తరకొరియన్ ప్రధాని కిం ఇర్ సూంగ్ ఈనెల కొందరు ఉన్నతోద్యోగులతో కలిసి మాస్కోకు బయలుదేరినట్లు ప్యాంగ్యాంగ్ రేడియో నేడు వెల్లడించింది. అయితే ఎందుకు వెళిందీమాత్రం చెప్పలేదు.

కిం ఇర్ సూంగ్ వెంట విదేశాంగ మంత్రి పాంఇర్, ఉపప్రధాని ఫాంగ్ ఇర్ యాంగ్, లేబర్ పార్టీ ఉపాధ్యక్షులు పాక్ చాంగ్ (1950 లో స్టాలిన్ బహుమానం పొందిన వ్యక్తి). ప్రభుత్వప్లానింగ్ కమిటీ అధ్యక్షుడు చోంగ్ మన్ చెయిర్, రైల్వేమంత్రి కిం పాయ్ ఇర్ లు మాస్కో వెళ్లారు

ప్రథమపంచవర్షీయ కార్యక్రమం పేటిమధ్యాహ్నం కొరియా తటస్థప్రాంతాన్ని దేరుకున్నట్లు భారతి ప్రచారోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ శ్రీనివాస్ వెల్లడించారు

ఇంచోన్‌నుంచి తటస్థప్రాంతానికి తమను హెలికాప్టర్ లలో తేరవేసే కార్యక్రమానికి భారతసైనికులు 'ఆపరేషన్ పతింగ్' (గాలిపట) అనిపేరు పెట్టారు

కొరియా రాజకీయ సమావేశ స్థలం

మిత్రరాజ్యాల అభిప్రాయం

వాషింగ్టన్, సెప్టెంబరు 1: కొరియా రాజకీయ సమావేశం అక్టోబర్ 15 న ప్రారంభించ కావాలనీ, అది జెనీవా కాన్ఫరెన్సుకు, హోనలూలూలలో ఏదోఒకచోట జరగాలనీ కమ్యూనిస్టులకు ప్రతిపాదించటానికి 16 మిత్రరాజ్యాలు నిశ్చయించినవని నేడిక్కడ అధికారిత్యా తెలియవచ్చింది. నేడు అమెరికన్ విదేశాంగ కార్యాలయంలో ఈ 16 దేశాల ప్రతినిధులు జరిపిన సమావేశంలో ఈ నిర్ణయం జరిగినట్లు తెలుస్తున్నది

సమావేశకాలమూ, స్థలము కమ్యూనిస్టులకు సమ్మతమో, కాదో తెలుసుకు నేందుకు వారితో రాయబార సంబంధాలు గల ఒక తటస్థదేశపు సహాయాన్ని తీసుకునేందుకు నిశ్చయించారనీ, దానికి స్వీడన్‌ను ఎంచుకున్నారనీ తెలుస్తున్నది

ఈ సమావేశాంతరం అమెరికా విదేశాంగమంత్రి డలెస్ ఇల్లా సమావేశాలు జరిగినట్లు వెల్లడించారు

కమ్యూనిస్టులు శాశ్వతశాంతిని కోరుతున్నారని అమెరికన్ ప్రతినిధి

కొరియాలో శాశ్వతశాంతి ఏర్పడాలనే కమ్యూనిస్టులు మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తాను భావిస్తున్నదని సమితిలో అమెరికన్ ఉపప్రతినిధి జేమ్స్ వాడ్‌స్వర్త్ నేడు న్యూయార్కులో రేడియోలో మాట్లాడుతూ ప్రకటించారు. కొరియా రాజకీయ సమావేశం తిప్పకుండా జయప్రదం కావలదన్న నమ్మకాన్ని ఆయన వెల్లడించారు

"కొరియాలో శాంతి నిర్వహణకు కమ్యూనిస్టులకు అత్యవసరంగా ఉన్నది అమెరికా కూడా రాజకీయ సమావేశం సఫలమయేట్లుగా కృషి చేస్తుంది సమావేశం ఇతర అంశాలను చర్చించటానికి ముందుకొరియా శాంతిసమస్యను తేల్చుకోవాలి

ఆసమావేశంలో ఇండియా పాల్గొనే విషయమై అమెరికా చూపించిన వైఖరిపట్ల అంతా చెప్పవున్నంత ప్రతికూలతే ఏమీలేదు ఈసందర్భంలో అమెరికా చూపించిన వైఖరిపట్ల అమెరికా ఇండియాల శాశ్వత సంబంధాలకు విఘాతకరమేమీకలగదు ఇండియా సమావేశంలో పాల్గొంటే తాను సమావేశాన్ని బహిష్కరిస్తానని దక్షిణకొరియా అధ్యక్షుడు సింగ్మన్ రీ పట్టుపట్టటంవల్ల అమెరికా అటువంటివైఖరిని అవలంబించటం జరిగివుండవచ్చు అని ఆయన వివరించారు

ప్రావ్‌దా విమర్శ

కొరియా సమావేశంలో ఇండియా పాల్గొనే విషయమై విశ్వకాజ్యసమితిలో అమెరికా వైఖరిగానూ, రాజకీయంగానూ ఘోరపరాజయం పొందిందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీపత్రిక ప్రావ్‌దాలో ఒకవ్యాసంలో ప్రకటించబడ్డది ఒత్తిడి, దబాయింపులతో అమెరికా ఇండియాను విరమించుకునేట్లు చేసిందనీ, కొరియాలో నిజంగా శాంతియుత పరిష్కారాన్ని అమెరికా కోరటంలేదని ఈ వ్యాసంలో నిరూపిస్తున్నదనీ అవగతిక ప్రాపించింది.

కొరియాలో అమలుపెట్టవ్య పేజాని పదినుంచి విరమించుకున్న జనరల్ వాసిలీవ్ దక్షిణ కొరియ ప్రభుత్వానికి సైనిక సలహాదారుగా నియమించబడతారని వాషింగ్టన్ సైనికాధికారవర్గాలు సూచిస్తున్నాయి.

గొప్ప అదృష్టం

ఫస్టుప్రైజు రు 6,60,000 సెకండ్ ప్రైజు రు 2,64,000
తర్డు ప్రైజు రు 1,32,000 విక్రయించబడుతున్నవి

లోకప్రఖ్యాతిగల బరిస్ కేంబ్రిడ్జి సైరు

డ్రా 22 10-53 రేస 28-10-53

టికెట్టు వెల రు 14-4 0 కాన్ఫెడరసీ బాటా రు 8-12-0

మీకు కావలసిన టికెట్లకుగాని కాన్ఫెడరసీ బాటాలకుగాని ఈదినిసిన అడ్రసుకు 26 9 53 తేదివరకు పోస్టు మనియార్డరుద్వారా పంపించినయెడల పంపబడును వివరములు కావలసినవారు పుస్తకం వ్రాయించిన వివరములు పంపించబడును

మైలవరపు సోమరాజు, నల్లమందుసందు, రాజమండ్రి

జూన్ 1953 నర్సిలో ప్రయిజులు పొందినవారు:

డా॥ శివశంకర్‌లాల్ శర్మ, గ్వాలియరు (కాన్పూరు) రు. 6,60,000, బూర్లగడ్డ మల్బారావుగారు, విడదవోలు (పెన్డు గోదావరి) రు. 2,500; మహేశ్వర్‌లాల్ & మనశ్యామలాల్ బెజవాడ రు 7 500, కొల్లూరు రామచంద్రరావు, సోంపేట (శ్రీకాకుళం

వరద బాధితులకు విరివిగా సహాయం

నెహ్రూ విజ్ఞప్తి

"ఆంధ్ర దేశంలోని గోదావరికి ఇటీవలనే వరదలు వచ్చి ఆ ప్రాంతంలో చాలా భాగానికి మహావిపత్తు సంభవించింది. అక్కడి ప్రజల ఆస్తికి విపరీతమైన నష్టం సంభవించినట్లు, ప్రజలు అనేక కష్టాలపాలైనట్లు వార్తలు వస్తున్నవి. అక్కడి ప్రజల సహాయానికి భారీ ఎత్తున పూనుకోవలసిన అవసరం యేర్పడింది.

ఎంతో సహాయం అత్యవసరంగా చేయవలసి వున్నది. చేస్తాం. ఇందుకు వుదారంగా విరాళాలివ్వమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రధాని జాతీయ సహాయ నిధికి ఈ విరాళాలు పంపించాలి. గోదావరి వరద బాధితుల సహాయ కార్యక్రమానికి తాము పంపించే విరాళాలు ఖర్చుపెట్టాలని భావించేవారు ఆ విధంగా విరాళాలతోపాటు పేర్కొనవచ్చు. మద్రాసు రాష్ట్ర గవర్నరుకు, ఆంధ్ర వ్యవహారాల ప్రత్యేకోద్యోగి శ్రీ సి ఎమ్ త్రివేదిగారలకుకూడా ఈ విరాళాలు పంపించవచ్చు."

—జవహర్లాల్ నెహ్రూ

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ శ్రావణ బ॥ విశాఖ 1953 సం॥ సెప్టెంబరు 3 గురువారం
శు॥ విశాఖ రా 5-14 అర్ధ రా 9 59
తి॥ రా 10-54 ల 12-37 కు
బు॥ జ్యేష్ఠ సెప్టెంబరు 4 శుక్రవారం
శు॥ జ్యేష్ఠ 24-0 పున ప 11-49 వర్జ్యం
రా 9-34 ల 7-51 కు.

ఆంధ్రపత్రిక

ఒకటేయని యెంచకుండిన నరవరి
యప్రియము తన మనంబున కగు ల
కొదంబుల పలియేయదనియె తేటగీతిమను
నరవరవర్మపథమును కెక్కెన్ (మహాభారతము)

శ్రీ విజయ సం॥ శ్రావణ బ॥ విశాఖ
గురువారం

ఉపఎన్నికలు

శాళహస్తి ఉపఎన్నికలో శ్రీ సంజీవరెడ్డిగారి విజయం వ్యక్తిగతమైనదికాదు. సంజీవరెడ్డిగారు ప్రదేశ కాంగ్రెస్ సంఘ అధ్యక్షుడు, ఆంధ్ర అసెంబ్లీ కాంగ్రెస్ పక్ష నాయకుడు.

ఈ ఉపఎన్నికలో కాంగ్రెసును ప్రతిఘటించింది స్వతంత్రఅభ్యర్థి కానికమ్యూనిస్టులు, కృషికార్ లోక్ పార్టీవారు. ఈ స్వతంత్ర అభ్యర్థిని బలపరచారు ప్రజాసోషలిస్టు నాయకులు. కాంగ్రెస్ అభ్యర్థిని బలపరచారు ఫలితం కాంగ్రెస్ విజయం.

శాళహస్తి కాంగ్రెస్ కు పెట్టనికోట క్రిందట ఎన్నికలలో ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థి ఇతర పార్టీల అభ్యర్థులపై ఇరవైవేల వోట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

ఈ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగ ప్రదేశ కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర అసెంబ్లీ ఆంధ్రకాంగ్రెస్ పక్ష నాయకులైన శ్రీ సంజీవరెడ్డి గారు పోటీచేయడంవల్ల ఈ ఎన్నికకు విశేష ప్రాధాన్యం ఏర్పడింది.

కాంగ్రెస్-ప్రజా సోషలిస్టు పార్టీలు ఏకంగా వుండిన, పరస్పరం సహకరించుకుంటూ వ్యవహరించుకల్గిన ఇతర శక్తులన్నీ ఏకమైనప్పటికిని ప్రజాస్వామిక విజయం తథ్యమని ఈ ఉపఎన్నిక, గత ఫిబ్రవరిలో జరిగిన పుత్తూరు ఉపఎన్నిక ఋజువుచేసినవి.

రామపంద్రపురంలో ప్రజా సోషలిస్టు అభ్యర్థి అపజయం కూడా ఈ విషయాన్నే స్పష్టంచేస్తున్నది. ఇక్కడ కాంగ్రెస్ అభ్యర్థిని నిలుపలేదు. ప్రజా సోషలిస్టు అభ్యర్థిని బలపరచుటకే రాష్ట్ర కాంగ్రెస్ సంఘం కార్యవర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం జరిగిన విధానంతో అసంతృప్తి చెందిన తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ ప్రముఖులు ప్రజా సోషలిస్టుపార్టి అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినట్లు కన్పిస్తుంది. ఫలితం కమ్యూనిస్టు అభ్యర్థి విజయం.

ఈ ఉప ఎన్నికల ఫలితాలు రాష్ట్రంలోని ప్రజాస్వామిక పక్షాలకు నేర్పిన పాఠం ఒక్కటే. ప్రజాస్వామిక పక్షములలో ఏ ఒకచిత్రం ఇతర పక్షాలను పాధించాలనే భావంతో కమ్యూనిస్టు, ప్రజాస్వామిక ప్రతికూలశక్తులతో చేతులు కల్పినా ఎవరూ పొందగల ప్రయోజనంఏమీ లేదు అని

ప్రకాశం పంతులు గారి నాయకత్వమున కాంగ్రెసేతర ప్రజాస్వామిక పక్షాలు కమ్యూనిస్టులను కలుపుకొని మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయడానికి ప్రయత్నించి విఫలమైనవి. శాళహస్తి ఉపఎన్నికలో కాంగ్రెసును ఓడించడానికి కృషి శాక్ లోక్ పార్టీ, కమ్యూనిస్టులు ఒకే విధానాన్ని అనుసరించినవి ఫలితం తెల్పింది.

కనుక, ఇప్పటికైనా, ఆంధ్రలోని ప్రజాస్వామిక పక్షాలు ఏకముఖంగా వ్యవహరించడానికి ప్రయత్నించడం తమకు రాష్ట్రానికి శ్రేయస్కరమని, తమ ముఖ్య వైషమ్యాలను, స్పర్థలను పెంచుకున్నందువల్ల తమకు గాని, రాష్ట్రానికిగాని ఎట్టి ప్రయోజనమూ లేదని గుర్తించాలి. నూతన రాష్ట్రాన్ని సుస్థిరం చేయడమే ఈ ప్రజాస్వామిక పక్షాల ఏకైక లక్ష్యమైనప్పుడు ఈ పార్టీలు ఏకోన్ముఖంగా కృషి చేయడం ఎంతమాత్రం కష్టంగాదు.

ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి గెలిపించి కాంగ్రెస్ కు అఖండ విజయాన్ని సంపాదించిన శాళహస్తి నియోజకవర్గ ప్రజలు అభినందనీయులు.

భారత సేవక సమాజానికి విరాళాలు

ప్రధాని నెహ్రూ విజ్ఞప్తి

మదరాసు, సెప్టెంబరు 1 భారత సేవక సమాజం నిధి సమకూర్చు, పథ్యులు చేర్చువారుమరియ జరుగుకలిగిన సమాజాభివృద్ధి కార్యక్రమములనురించి పండిత జవహర్ లాల్ నెహ్రూ గారు యీ క్రింది విజ్ఞాపన వెల్వరచియున్నారు. అభ్యుదయకరమైన మారుతున్న భారతదేశ నిర్మాణబాధ్యతకు పంచవర్ష ప్రణాళిక ముఖ్యమైన ప్రాతిపదిక కావలదు మన ఆశయసిద్ధిని జరుగుకోవటానికి మనము ఆ ప్రణాళిక కొన్నిమార్పులు కలిగి విమర్శలకు గురిఅయినప్పటికీ అనుసరించి కొనసాగించవలసి యున్నది. అది ఒక పార్టీ ప్రణాళిక మాత్రంకాదు. పథ్యులు పాల్గొనదగిన ప్రణాళికగా నుద్దేశించి దేశం ముందర పెటియున్నాము. ప్రజలు సహకారము ఉత్సాహము చూపుచున్నారు. అందుకు సంతోషము కలుగుచున్నది. ప్రణాళిక కార్యక్రమాన్ని బలపరచటానికి బిచ్చికంగా పనిచేసే వాలంటీర్ల సహకారము సహాయ్యము చాలా అవసరము. అది లభించినచో కార్యక్రమ సఫలత సులభమగును. ఆ విధ

వరదబాధితులకు కాంగ్రెస్ కార్యకర్తల సహాయం

రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శుల సంయుక్త విజ్ఞప్తి

[illegible]క్తి, ఆగస్టు 31: గోదావరి [illegible]తులకు సహాయం సేకరించు[illegible]యాత్రాస్థుల కాంగ్రెసు [illegible]లు, కాంగ్రెసు సంఘాలు [illegible] చేయవలసిన [illegible] కాంగ్రెసు కార్యదర్శి వెంకటకృష్ణారావు, [illegible] జిల్లా కాంగ్రెసు [illegible] కడిమెట్ల గంగరాజు, [illegible] జిల్లా కాంగ్రెసు కార్యదర్శి [illegible] శేషయ్య, [illegible]పురం జిల్లా కాంగ్రెసు [illegible]రెడ్డి, గుంటూరు జిల్లా కాంగ్రెసు [illegible] కార్యదర్శి [illegible] వెంకటదిట్టి [illegible]రావుగారలు సంయుక్తం [illegible] చేస్తున్నారు

[illegible] కనీ, విని ఎఱుగని [illegible] గోదావరి విజృంభించి, [illegible] రెండు వేల కుటుంబాలను భీభత్సము చేసి గోదావరి [illegible] విపత్కర పరిస్థితులు తెచ్చి [illegible] వందలకొలది గ్రామాలను నీట [illegible] మునిగిపోయి గ్రామాలు [illegible] పైబట్లు దెబ్బతిన్నాయి [illegible] మెట్ట రాజమహేంద్రవరము [illegible] చాలా శిథిలమైపోయింది [illegible]పురం, రాజోలు, పాల[illegible]పురం, భీమవరం, కాకి[illegible], కాకినాడలు ఇంధిధించినవన్నీ [illegible]పోయి ప్రజలు విడిగటు [illegible]ము వ్యవసాయదారులు విరాధారులై [illegible]లు తిరుగుతున్నారు లెక్కలేని పశు [illegible] పరదలపాలయ్యాయి [illegible] కొట్టుకుపోయింది [illegible]గారమైన నిధికి వుంచుకొన్న ధాన్యం [illegible] వుంటానికి యింది. దక్షిణదేశపు ధాన్య [illegible] కటుకోటపోయి గోదావరిడెల్టాలో ఈవారు [illegible]లాది ప్రజలయిలు, తినటానికి తిండి, [illegible] దక్షిణానికి బట్టలు దిక్కక లక్షలు [illegible] విపత్తు ఇవి రాజ్యాయులైయున్నారు [illegible]యుండలేదు. గతిలో యింతటి ఘోర [illegible] యిదివరకెన్నడు సంభవించి [illegible]కటిపోటాలు లేవు ఆశ్చర్యము లేదు ఈ ప్రబలటం, లావుండగా గోరుచుట్టు పైన [illegible]న్నది బలాగా, అంటువ్యాధులు [illegible] చ పశ్రాలు తురియటం జరుగు [illegible] వారు హారానికి వెయ్యిమంది కల [illegible] అతకోటభిపోయున్నారని, అధికార [illegible]ర్గుల చర్చిత అంటున్నారు. యిన్ని [illegible]ధాల యిక్కట్లకు గురిఅయిన గోదావరిడెల్టాప్రజలకు మన సంపూర్ణ సహాయసంపత్తులయిచ్చి ఆదుకొనవలసి యున్నది అధికారులు,అనధికారులు చేతిసైంతో కృషి చేస్తున్నారు యి[illegible]ంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు స్వయంగా ఆ ప్రాంతాలలో పర్యటించి క్షేమతీసుకొంటున్నారు పునరావాసానికి పదికోటిఖర్చుతో ప్రణాళిక తయారుచేశారు త్వరలో సంపూర్ణ సహాయమిచ్చి ఆ ప్రణాళికను అమలు పరచి, అందరికీ సహాయమందేటట్లు చేయించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నాము వరద ప్రాంతములోని కాంగ్రెసు కార్యకర్తలు, సంఘాలు - వరదబాధితులకు సహాయం చేయుటలో నిర్విరామకృషి చేస్తున్నారు ఆంధ్రదేశములోని కాంగ్రెసుసంఘాలు, కార్యకర్తలు అంతా శ్రద్ధతో ఘోరాతిఘోరమైన ఈ సహాయ కార్యక్రమానికి తోడ్పడవలసి యున్నది ధనధాన్యములను, బట్టలను వసూలు చేసి ఆ ప్రాంతములోని మన సహాయ సంఘాలకు పంపాలి ఆంధ్రప్రజలు త్యాగనిరతిని మరింత గానూపి, పోదరి ప్రజలకు విచ్చిన విపత్తును తెట్టుకోవటానికి సంఘార్థ సహకారము యివ్వాలని వినతిజేస్తున్నాము.

శ్రీ భక్తవత్సలనాథన్‌కు శాసనసభ్యుని విజ్ఞప్తి

రాజమండ్రి, ఆగస్టు 29 గోదావరి వరద బాధితులకు ఏ కొలంలో బియ్యం మందులు సహాయ చేయించినందుకు రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ సత్యనాథన్‌ను అభినందించుచూ వరద బాధితులకు సహాయంగా అమలు జరుగదగు కొన్ని కార్యక్రమాలు సూచిస్తూ రాజమండ్రి నియోజకవర్గ శాసనసభ్యుడు పి ప్రభాకర చౌదరిగారు కోక విజ్ఞప్తి చేసారు

వందలో ఇండ్లు కోల్పోయిన వారికొరకు ప్రభుత్వం నిర్మించ దలచుకొన్న చిన్న చిన్న యిండ్లు రాజమండ్రి మొదటి వార్డులోని ఆల్కాట్ గార్డెన్సులోను, మూలమిట్టు, ఎమిపంలోని ఖాళీస్థలంలోను, అరు కళాశాల కొత్త భవనం ఎమిపంలోను, కొగిశాలమిల్లు మహాపంలో నిర్మించితే ఆయా ఉద్యోగస్థులకు తిరిగిరులకు వీలుగా వుంటుందని ఆయన సూచించారు వందలో మునిగిపోయిన ఇండుపోగా మిగతావాటిని బాగుచేయించే కార్యక్రమానికి ప్రభుత్వమే పూనుకోవాలని కోరుతూ అందుకు కావలసిన పనివారలను శ్రమదానమైన వేతనాలమీద తాము ఎప్పటి చేస్తామన్నారు ఇందు బాగుచేయించడానికి కావలసిన పాత సామాను చౌకధరలకు సప్లయి చేయించాలనీ, ఆ పాతసామాను రాజమండ్రికి తెప్పించడానికి ఖర్చులు ప్రభుత్వమే భరించాలనీ, వాగ్గాలకి ఓడ ఉద్యోగస్థుల ఆజమాయిషీలో చవక దుకాణాలు పెట్టాలనీ, పాగాకు బారన్లు కట్టేందుకోసి పాగాకు పుత్తి తీరులకు ప్రభుత్వం అప్పులివ్వాలనికూడా ఆయన సూచించారు. (స్వ: పి)

అమలాపురం వంతెనదగ్గరిరోడ్డుమీద వరదతీసివోయిన పదిరోజులకుకూడ నడుముమోతున నీరుప్రవహిస్తుండగా జనం పడవసహాయంతో దాటుతున్నదృశ్యం



కేంద్రమంత్రి గిరిగారు తిమడూరువచ్చినప్పుడు బండార్లంక (అమలాపురం తాలూకా) స్థానికులు వరదమూలంగా తమకుకలిగిన మహాకష్టాన్ని మంత్రిగారికి విన్నవించుకొంటున్న దృశ్యము

సెంట్రల్ డెల్టాలో హెజ్మాడీ పర్యటన

ముంపు దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలన

అమలాపురం, ఆగస్టు 31: శుక్రవారం ప్రభుత్వ రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ వి ఎస్ హెజ్మాడీగారు, నిన్న బొబ్బర్లంక వచ్చారు ఆర్ డి ఓ శ్రీ పేనులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు వి వి నారాయణరావుగారలు, హెజ్మాడీగారికి స్వాగత మిచ్చారు. వీరందరితో కలసి, హెజ్మాడీగారు, ఏనుగు సుబాల్, ముందపల్లి గండ్లను చూచారు అక్కడినుంచి కొత్తపేట, అంబాజీపేట గన్నవరం, మొండిపులంక, గ్రామూలపల్లి, అక్కడ పడిన గండ్లు చూచారు గోదావరి వరదల్లో విపరీతంగా నష్టపడి మునుగు వేయి ఇళ్ళు కూలిపోయిన, బండార్లంక గ్రామం చూచి, రాత్రికి అమలాపురం వచ్చారు

మా విలేఖరి వారిని కలుసుకోగా వరదనష్టాలను గురించి లెక్కలు తయారుచేయబడుతున్నవని, ఆ లెక్కలు పూర్తిఅయితేగాని నష్టం పూర్తిగా అంచనా వేయజానికి వీల్లేదనీ గండ్లు పూడ్చేపని చురుకుగా జరుగుతున్నదని చెప్పారు ఈ ఉదయం కోటిపల్లిమీదుగా మద్రాసుకు ప్రయాణమై వెళ్లారు

రాజమండ్రి ముంపు ప్రాంతాలు

రివెన్యూబోర్డు సభ్యులు శ్రీ వి ఎస్ హెజ్మాడీగారు నిన్న ఉదయము మెయిలులో మద్రాసు నుంచి యిక్కడకు వచ్చారు మున్సిపల్ చైర్మన్ డాక్టరు ఎ వి నాగేశ్వరరావుగారు వారిని కలుసుకొని రాజమండ్రీపట్టణములో గోదావరి వరదవల్ల ధ్వంసమైన ప్రాంతాలు ఆర్యాపురం, కోటిలింగాలు, పేటం పేట, లింగంపేట తుమ్మలాన, మజంపీధి, యిస్సీను పేట, అలక్కటతోట వగైరాలను చూపించి ఆ స్థితిమము వగైరాలవివరించిచెప్పారు. శ్రీ హెజమాడీ నిన్న సాయంత్రము కోనసీమకు ప్రయాణమై వెళ్లారు

(స్వ వి)

బండారులంక పంచాయతీ అధ్యక్షుని అమోఘ సేవ

ఆంబాజీపేట, ఆగస్టు 26: గోదావరి వరద 16 తారీకు రాత్రి బండారులంక గ్రామంలో ప్రవేశించి నీటిమయంచేసి వేసినది నీటి ఉధృతమునకు యిండ్లుకూలుట యిండ్లలోని నీరు ప్రవహించుటచేత ప్రజలు భీతి చెంది కట్ట బట్టలతోటి పంకను పిల్లల నెత్తుకొని ఇండ్లలో సామానులు కూడా వదిలి పెట్టి నిలువ నీడలేకుండా ఉన్న సందర్భములో బండారులంక పంచాయతీబోర్డు అధ్యక్షులు వాసిన వెంకటరత్నముగారు సుమారు 1500 వందల మందికి భోజనాది సమస్త పదుపాయాలు కలుగజేసి ఆదరించారు. సుమారు 40 బస్తాలు బియ్యం 200/- లు రొక్కం పంచిపెట్టారు. వారంరోజులమండి కూడా పూటకు 100 మంది వరకూ భోజనములు పెట్టుచున్నారు యితరులుకూడా ఎవరికితోచినది వారు బీదలకు ధర్మములు చేయుచున్నారు

పశ్చిమబెంగాలు ఆంధ్రసంఘీయులకు విన్నతి

కలకత్తా, ఆగస్టు 28 వరదలమూలంగా నిరాశ్రయులై పల్లా పెదరైనా యివా హా అగచాట్లకు గురియగుచున్న లక్షలాది గోదావరి వరద బాధితుల సహాయార్థం పశ్చిమ బెంగాలులోని ఆంధ్రసంఘాలవారంతా విరివిగా విరాళాలు వసూలు చేసి, శ్రీ ఎ రామస్వామి, కోశాధిపతి, పశ్చిమబెంగాలు ఆంధ్రసంఘం సెం 8 ఎరియట్ లేక్, కలకత్తా 16 చిరునామాకు పంపాలని, రాష్ట్రోతరాంధ్రులు పోదరాంధ్రులఎడల తమ ఔదార్యాన్ని, త్యాగశీలతనూ, ప్రదర్శించాలనీ, శ్రీ కొటూరి అప్పలస్వామిగారు ప్రకటిస్తున్నారు.

కావలిప్రయం సేవకసంఘం కృషి

కావలి ఆగస్టు 29: రాష్ట్రీయ స్వయం సేవక సంఘ కార్యకర్తలు 25 రాత్రి సమయానికి వరదబాధిత సహాయ కార్యక్రమం నిర్వహించారు ప్రధాన వీధులలో ప్రజలను సమాచార పరచి, వరదబాధితులు దీనావస్థలు విన్నవించి తక్షణసహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు 26 నుంచి విరాళాల వసూలు ప్రారంభించారు శ్రీకె పి వెంకయ్య ప్రభృతులు చురుకుగాపనిచేస్తున్నారు

మాధవరం గ్రామస్థుల కృషి

మాధవరం, ఆగస్టు 26: గ్రామసేవ సమితివారు వివిధగ్రామాలలో రు 2 వేలు సేకరించారు, సభలో 100 వస్త్రములు దానము చేయబడినది "పోట శ్రీరాములుగారి జీవితం" బుర్రకథ చెప్పబడినది

సరుపురావుపేటలో వసూళ్లు

వరపరావుపేట, ఆగస్టు 28 స్థానిక ఆర్ యస్ యస్ కార్యకర్తలు యితరులు వరదబాధితుల సహాయార్థం విరాళాలు సేకరిస్తున్నారు.

గ్రామ సంక్షేమ ఉద్యోగుల సహాయం

1000 బస్తాలబియ్యం పంపకం. 10 వేలమందికి యింజెక్షన్లు

రాజమండ్రి, ఆగస్టు 30 గోపన్నపాలెం, ఆంధ్ర గ్రామసేవక విద్యాలయ విద్యార్థులు, రాజమండ్రిపిర్కా గ్రామపంచాయతీను బాధితప్రాంతాలలో సహాయ కార్యక్రమం ప్రారంభించారు ఒక్కొక్క దళంక్రింద నాలుగైదు గ్రామాలవంతున 8 దళాలుగా రెండు కార్యక్రమం నిర్వహిస్తున్నారు

సంక్షేమ ఉద్యోగుల సహకారంతో ప్రభుత్వం 1000 బస్తాల బియ్యం ఉచితంగా యీ గ్రామాల్లో పంచిపెట్టారు మరో 500 బస్తాలు కొప్పించడేయేర్పాటు జరుగుతున్నవి

విశాఖ వైద్యవిద్యార్థిదళం, ఆరోగ్యశాఖాధికారుల సహాయంతో యిప్పటికి యీ ప్రాంతంలో 10,000 మందికి కలరానివారణ యింజెక్షన్లు యిచ్చారు

(పి టి ఐ)

కైకలూరులో విరాళాలు

కైకలూరు, ఆగస్టు 29 స్థానిక మ్యూనిసిపులు, యితర రాజకీయ పక్షాలు, సంస్థలు, రు 92-2-0 లు వసూలుచేసి రాజమండ్రిలోని వస్త్ర కమిటీకి పంపారు యస్ జి వో సంఘం, ఉపాధ్యాయ, వర్తక, సంఘాలవారు కూడా సేకరిస్తున్నారు

వరదబాధితులకు అన్నదానం

రామచంద్రపురం, ఆగస్టు 28 వరదబాధితులకు సుమారు 4 వేలమందికి శ్రీకె వి శెట్టి సోదరులు, (లక్ష్మీ విలాస్ కాఫీహోటలు) వారు అన్నదానం చేశారు

కనిగిరి విద్యార్థులచే విరాళాల సేకరణ

కనిగిరి, ఆగస్టు 29: హైస్కూలు డెమొక్రాటిక్ విద్యార్థి యూనియన్ వారు యిప్పటికి రు 50/-లు విరాళాలు వసూలు చేశారు ఇంకా చురుకుగా పాల్గొన్నారు ప్రజలకు వరదబాధితుల విపత్సాధనలు వర్ణించి విరివిగా విరాళాలు సేకరిస్తున్నారు

సామాజిక సహకార సంఘాలు: జననిధి: వరదబాధితులకు వినియోగం

శ్రీకాకుళం తాలూకా సహకారసంఘాల నిర్ణయం

చీపురుపల్లి, ఆగస్టు 29 శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ పట్నాయక్ గారి అధ్యక్షతన 26 వ తేదీని చీపురుపల్లి లోకలు యూనియను ఆఫీసులో, గోదావరి బాధితులకు సహాయ్యము కొరకు, తాలూకా సహకారసంఘముల ప్రతినిధుల ప్రత్యేక సమావేశము జరిగినది

గోదావరి వరదబాధితుల సహాయ్య సంఘమునకు యీదిగువ సుదవారించిన వారిని సభ్యులుగా ఎన్నుకొన్నారు:

శ్రీయుతులు వాండ్రంగి సత్యనారాయణపట్నాయక్, (అధ్యక్షులు) పాగి విశ్వనాథరాజు ఉపాధ్యక్షులు పత్యనారాయణ,(కోశాధికారి కార్యదర్శి) బి వి, సుబ్బయ్యనాయుడు (ఉపాధ్యక్షులు) లోకలుసహకార్యాని అప్పలనాయుడు రాతు పైడిపునాయుడు, అవకాపల్లి రామమూర్తి నాయుడు, పండాన తిరిటినాయుడు, తుమ్మగుంట సుబ్బన్న నాయుడు, జనపాల తిరుపతిరావు నాయుడు గార్లు

గోదావరి వరదబాధితుల సహాయ్య సంఘమువారు సేకరించిన విరాళములను చీపురుపల్లి అర్బన్ బ్యాంకులో కరెంటు ఎకౌంటు ప్రారంభించి పదకు ఎకౌంటులో జమచేయుచుండుటకు తీర్మానించారు

తాలూకాలలో గల సహకారసంఘములలో నిలవయున్న సామాజిక ప్రయోజనవిధి వరదబాధితుల సహాయ్యము కొరకు చీపురుపల్లి అర్బన్ బ్యాంకులోగల ప్రత్యేక ఖాతాకు పంపించవలసినదిగా అన్ని సంఘములకు విజ్ఞప్తిచేశారు సహకార సంఘములలోగల సభ్యులెలదు తమ కిక్కట్టాయనపారము వరద బాధితులకు సహాయ్యము చేయవలసి వచ్చినదిగా విజ్ఞులు చేయుటయేగాక కమిటి సభ్యులు ఆయాప్రాంతములలో విరివిగా ప్రచారములు గావించుటకు తీర్మానించారు యీనిధిని సేకరించుటలో అవసరమగు సహాయసంపత్తు లొసంగవలసినదిగా స్థానిక యూనియను సూపర్వయిజర్లను, సెంట్రలు బ్యాంకువారిని, డిపార్టుమెంటువారిని కోరారు

ఆరుంబాక పంచాయతీ విరాళం

చెరుకుపల్లి, ఆగస్టు 29 పంచాయతీ బోర్డువారు 26 వ తేదీ రావూరి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతన సమావేశమై వరదబాధితుల సహాయార్థం రు 50/-లు పంపాలని తీర్మానించారు

తమిళనాడులో భూదాన యజ్ఞం

14 వేల ఎకరాల సేకరణ

మదరాసు, సెప్టెంబరు 1 ఏళ్ళ తమిళ జిల్లాలలో భూదాన కార్యక్రమము నకు గాను 14000 ఎకరాలకు పైగా యివ్వబడ్డది ఈ మొత్తంలో 5000 ఎకరాలు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు పి ఎస్ పి నాయకుడు, శ్రీ కామరాజ్ నాడార్, టి ఎస్ పి పి అధ్యక్షుడు ఉపాధ్యాయుల పర్యటన ఫలితంగా సమావేశమని నిన్న తిరువల్లిక్కేణి సమీపతీరమున ఒకానొక గడ్డిలో హర్షధ్వానముల మిన్నుముట్టగా ప్రకటించబడింది

ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ గారికి నిన్న సాయంత్రం రిపన్ భవనంలో కాంగ్రెసమనువారు పౌరసన్మానం సాగినారు

పాక్ రాజ్యాంగము భారత నాయకులతో చర్చలు?

కరాచీ, ఆగస్టు 31 పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎస్ బి అహమ్మద్ మంగళవారం ఉదయం నిమాంలో న్యూఢిల్లీకి వెళ్ళుతున్నారని వేటికాత్రి పొద్దుపోయి పి. టి. ఐ. ప్రకటించింది.

సన్నపాలకు పోజరయ్యే సైనికోద్యోగులు

భారత ప్రభుత్వ కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: సన్నపాల్లోను, విందుల్లోను పాల్గొనేటప్పుడు సైన్యం తాలూకు ఉద్యోగులు ఆఫీసరు ఎటువంటి నియమాలను పాటించాలో నిర్ణయిస్తూ భారతప్రభుత్వం కొత్త నిబంధనలను తయారుచేసింది

వీటిని అనుసరించి ఇకపై సన్నపాల్లోను, విందులోను పాల్గొనేముందు ఈ ఉద్యోగులు, ఆఫీసర్లు వీటికి ఏ రాజకీయ పక్షానికిగాని, మతసంస్థకు గాని సంబంధంలేదని తేల్చవలసి వస్తుంది పెద్ద పెద్ద ఉద్యోగులయితే తమ తమ సేనానుల అభ్యనుజ్ఞనుగాని, ప్రధాన అధికారి అభ్యనుజ్ఞనుగాని, అవసరమైనచోట్ల ప్రభుత్వం అభ్యనుజ్ఞగాని పొందాలి

ఇక ఈ నిబంధనల్లో గాని, సన్నపాల్లో గాని పాల్గొనవలసిన ఉపదేశాలను తప్ప, పెద్దపెద్దబహుమతులు స్వీకరించకూడదు. ఇవి వీటిల్లో కూడా చెప్పబడింది.

టప్పుడు, తన తిరుపు, తాను నాయకత్వం వహిస్తున్న సైన్యం తరుపు ధన్యవాదాలు చెప్పడం స్థానికప్రభుత్వోద్యోగుల సహకారాన్ని మన్నించడం తప్పితే వాళ్ళ ఎక్కువ ఏమీమాట్లాడరాదు

సమితి అధ్యక్షపదవి

శ్రీమతి విజయలక్ష్మికే పాకిస్థాన్ వోటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 : ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షపదవికి పోటీ చేస్తున్న శ్రీమతి విజయలక్ష్మీపండిట్‌కు పాకిస్థాను తన వోటు యిస్తుందని ఈ వేళ యిక్కడి తెలియజేయబడింది.

వినోద ప్రదర్శనలద్వారా వరద బాధితులకు విరాళాల సేకరణ ప్రయత్నం

రాజమండ్రి హిందూ సమాజంవారి నిర్ణయం: పట్టణ వర్తక గుమాస్తాల సంఘంవారి వస్త్రదానం

రాజమండ్రి, ఆగస్టు 31: రాజమండ్రిపట్టణ బట్టల వర్తక గుమాస్తాల సంఘమువారు-వారి పనోద్యోగులలో ఇళ్లు కోలోయిన వారికి 26 మందికి ఒక్కొక్కరికి ఒక్కొక్క జోతల చాపు-రెండు చొక్కాలకు గుడ్డ-కుంచెకు బియ్యమూ యిచ్చి ఆదరించారు.

ఇండ్లు కోలోట్టు కొన్న కోరు ఉద్యోగులూ-జవానూ కిడిదు గుమాస్తాలకూ 100 మందికి పంచెలచాపులూ చొక్కాగుడ్డలూ స్థానిక సబజడ్జీలు శ్రీ కె యస్ చౌదరీ, శ్రీ కేదారం పత్యనారాయణగార్ల అధ్యక్షతన పంచిపెట్టబడెను

స్థానిక హిందూ సమాజంవారు శ్రీ వ్యాపతి కామేశ్వరరావుగారు అధ్యక్షులుగా, శ్రీ చింతలూరి కామమంత్రిరావు కార్యదర్శిగా, రంగనాథం శ్రీ నిడదవోలు అచ్యుతరామయ్య కార్యకర్తగాను ఒక సంఘమును ఏర్పాటు చేసి ఆ సంఘముద్వారా వినోద ప్రదర్శనల యేర్పాటు చేయుటకు అందువల్ల వచ్చే ఆదాయమును వరదబాధితులకు తిండి, గుడ్డ, ఆవాసము యేర్పాట్లకు వినియోగించుటకు నిర్ణయించాయి

గంపలగూడెంలో కమిటీ యేర్పాటు

గంపలగూడెం, ఆగస్టు 29: గంపలగూడెం స్థానిక ఉన్నతి పాఠశాల ఉపాధ్యాయ సంఘమువారు 25వ తేదీని ప్రధానోపాధ్యాయులు శ్రీ కోటగిరి సీతారామమూర్తిగారి అధ్యక్షతన సమావేశమై గోదావరి వరద బాధితుల సహాయార్థం విరివిగా విరాళములు సేకరించుటకు తీర్మానించారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇచ్చు విరాళములతోపాటు చుట్టుపట్ల గ్రామములలో విద్యార్థుల సహాయముతో విరాళములు సేకరించుటకుపాఠశాల ఉపాధ్యాయులైన శ్రీయుతులు అప్పారావు, రామయ్య, భాస్కరరావు, పరమేశ్వరుడు, గార్లతో ఒక సంఘము నియమింప బడినది తమరి విద్యార్థుల సమావేశములో ఉపాధ్యాయులకు సహాయపడుటకై విద్యార్థుల జటులు ఏర్పరుచుకొనబడినవి

వరదప్రాంతంలో శ్రీకారుణ్యానందస్వామి పర్యటన

రాజమండ్రి, ఆగస్టు 25: గోదావరి వరదలలో మునిగిపోయిన రాజమండ్రి వెంకటనగరం, తొర్రిపు, మాలకల్లంక, జాలిమూడి, కొటవరం, మునిపల్లెడు, రాజం పేట, పెదుల్లపల్లి, యిమగుంటివారి పేట సుగ్గళ్ళ, రఘుదేవపురం, బుచ్చం పేట, గుమ్మలూరు, ముల్లగాలగ్రామంలో శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘ స్థాపకులు శ్రీ కారుణ్యానంద స్వాములవారు పర్యటించగా యీ గ్రామాల్లో యిది వరకెన్నడూ కని, విని, యెఱుగని విధం పంథినించినట్లు, క్రొత్తగా కట్టిన అనేక భవనాలు కూలిపోయినట్లు, వేలకొద్దీ ఎకరాల పంట పూర్తిగా ధ్వంసమై పోయినట్లు, అనేకమంది ప్రాణరక్షణకై యితర గ్రామాలు చేరుకొన్నట్లు, ఆస్తి విధం విపరీతంగా సంభవించినట్లు తెలిసినదనీ, యీ వరద బాధితులకు ప్రభుత్వం ఎంతయినా సహాయం చేయాలని, రైతులకు విత్తనాలు పుచ్చితంగా పంపయ చేయాలనీ,పడీ లేకుండా అప్పులు మంజూరు చేయాలనియు ప్రతిగ్రామంలోనూ అన్నం, అంబలి కేంద్రాలు నిర్వహించాలనీ, చౌకధాన్యం డిపోలు పెల కొల్పాలనీ శ్రీ స్వాములవారు విజ్ఞప్తి చేస్తున్నారు

ప్రభుత్వం వరదబాధితులకు సహాయం చేసుందికా యని ప్రజలు వూరుకోకుండా ప్రతి ఒక్కరూ యీకష్ట కాలంలో యథోచితంగా సహాయం చేసి వరదబాధితులను కాపాడాలనీ, వరదబాధితుల సహాయార్థం ప్రతి గ్రామంలోనూ ధన, ధాన్య, వస్త్రములను సేకరించి వరద బాధితులకు సేవచేయుచున్న శ్రీ గౌతమీ జీవకారుణ్యసంఘం, రాజమండ్రికి పంపించాలని శ్రీస్వాములవారు ప్రకటిస్తున్నారు

బుర్రకథలద్వారా డబ్బు బియ్యం వస్త్రాల సేకరణ

రాజమండ్రి, ఆగస్టు 29 గోదావరి వరదబాధితుల సహాయార్థం, తాడేపల్లిగూడెం తాలూకా, కృష్ణాయపాలెం వాస్తవ్యులు శ్రీ పుట్టా సుబ్బారావు, శ్రీ చుండ్రు రామారావుగార్లు గ్రామపెద్దలు, శ్రీ మేడిదర్ల గోపాలకృష్ణమూర్తిగారల సహాయంతో గ్రామాలో బుఱ్ఱకథలు చెప్పి, రు 112 ర-6 రొకం, 48½ జంచాల బియ్యం అరుబందల దూపాయలు, కిమ్మక్తుగల 221 బట్టలు సేకరించి, రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘమునకు సమర్పించారు

వీరు ఒకబండికట్టి, వాగ్దానంచేస్తూ-గ్రామాల్లో బుఱ్ఱకథల ద్వారా విరివిగా విరాళాలు సేకరించి శ్రీ గౌతమీ జీవకారుణ్యసంఘమువారు పంపడానికి నిశ్చయించారు.

54 బస్తాల చోళ్లు కర్మం

రాజమండ్రి, ఆగ 28: పెద్దాపురం డెప్యూటీ కలక్టరు, తాలూకా తహసీలుదారుగార్లు, గోదావరి వరదబాధితుల సహాయార్థం పెద్దాపురం తాలూకాలో విరాళాలు సేకరించి 54 బస్తాల చోళ్లుతాని వరదబాధితులకు అన్నివిధాలా సేవచేయుచున్న శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘమువారికు పంపించారు

కేసవరం గ్రామవిద్యార్థులు 50 కుంచాల బియ్యం రు 8 లు సేకరించి శ్రీ పెనపాటి పెదరాయుడుగారు, చిదగాబాబుగార్లు ద్వారా జీవకారుణ్య సంఘమునకు పంపించారు

వద్దిపర్రు గ్రామానికి 7 లక్షల రూ ల నష్టం

కర్నాపురం తాలూకా వద్దిపర్రు గ్రామపంచాయతీ బోర్డు అధ్యక్షుడు వడ్లపాటి వ్యాసుయేలుగారిలా గ్రామన్నారు వద్దిపర్రు గ్రామమున సుమారు వెయ్యి ఎకరాల భూమి పాసు అవుతున్నది గోదావరి వరదలవల్ల పస్యములు పూర్తిగా నష్టపడి కాళీ భూమి మాత్రమే మిగిలియున్నది. పంటభూమివలన సుమారు ఆరులక్షల రూపాయలున్నూ, యిండ్లవల్ల ఏడెనిమిదిలక్షల రూపాయలు కనీస నష్టం కలిగినట్లు అందరా వేయబడినది గ్రామములో నుండి ఇతర గ్రామములకు పోయినప్రజలు 25 26 తేదీలలో స్వగ్రామము చేరుకుంటున్నారు పాలకొల్లు హైస్కూలులో పనికల్పించి కొంతమందిని పోషించిన పెద్దలకున్నూ కొంతమందిని సుమ్మలూరు పంచాయతీవారు ఆదరించి వందుల కున్నూ గ్రామములోని పశువులను కనిపెట్టుకొని గ్రామ చెర్వుగట్టుపై వున్న 800 మంది ప్రజలకు ఉచిత భోజన సదుపాయములు కలుగజేసి ఆదరించిన శ్రీ పర్నాపురం కలెక్టరుగారికి యింకు మూలముగా గ్రామమంతరపున కృతజ్ఞతి తెలుపుచున్నాము

తెనాలి మున్సిపల్ కౌన్సిల్ విరాళం 1500/-లు మంజూరు

తెనాలి, ఆగస్టు 31 స్థానిక పురపాలకసంఘసభ్యులు కౌన్సిలర్ ఎస్ ఎల్ నారాయణగారి అధ్యక్షతన సమావేశమై గోదావరి వరదబాధితుల పట్ల సానుభూతి ప్రకటిస్తు, బాధితుల సహాయార్థం 1500 లు విరాళముగ యిచ్చుటకు తీర్మానించారు

మురమళ్ల వగైరా గ్రామాలకు విశేషనష్టం

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకాకు చెందిన మురమళ్ళి, పసుపులంక, కొమరగిరి, ఎరుకులంక, పాతి ఇంజరం మరి తిప్పదివి జి వేమవరం, తెలతెప్ప, కేశవపాలెం వగైరా గ్రామాలకు గోదావరివరదలవల్ల విశేషనష్టం సంభవించింది ఈ గ్రామాల ప్రజలు సుమారు 8 వేలమంది ఏటిగట్టుపై కాలక్షేపం చేశారు. ముమ్మడివరం డి ప్యూటీ తహసీల్దారుగారితో మాట్లాడగా రెవెన్యూ ఇన్స్పెక్టరుగారితోనూ చెప్పుకోగా, కొన్ని వౌకలు తెప్పించి కొంతమందిని సురక్షిత ప్రాంతాలకు చేరవేశారు ఈ వరదల్లో పశునష్టం పంటనష్టం అపారం ముంపుతగిలిన గ్రామాలన్నీ దుర్భావస్థ కొడుతూ, అంటువ్యాధులు ప్రబలటట్లున్నవి శ్రీ కళావెంకట్రావుగారు యీ ప్రాంతాలకువచ్చి, పేదవాడలకు చాలా సహాయపడ్డారు

రాకపోకలమారాలు, తింతిత్తిపాలాసౌకర్యాలు పూర్తిగా పాడైపోయినవి ప్రజలకు ఆహారధాన్యాలుగాని పశువులకు గడ్డిగాని లేదు ప్రభుత్వం తక్షణం సహాయం ఎంపడం అవసరం

జేగురుపాడు గ్రామస్థుల సహాయం

రాజమండ్రి, ఆగస్టు 26: గోదావరి వరదవల్ల నష్టపడ్డబాధితుల సహాయార్థం తూ గో జిల్లా జేగురుపాడు గ్రామంలో అద్దంకి కృష్ణమూర్తి, అద్దంకి దుర్గా జగన్నాథరావు, పాతూరి తిరుపతిరావు రేమెళ్ళ శ్రీనివాసరావు, గార్లు విరాళాలు సేకరించి రాజమండ్రి శ్రీ గౌతమీ జీవకారుణ్య సంఘానికి రు 386-లు పంపించారు వరదబాధితులకు యీవిధంగా విరాళములు సేకరించడములో జేగురుపాడు గ్రామపెద్దలు తూరంకి సూర్యనారాయణమూర్తి అద్దంకి వెంకట్రాయుడు, రేమెళ్ళ విశ్వేశ్వర్రావు, కలగంటి గోపాలకృష్ణారావు, అద్దంకి పరూర శీతారామారావు గారపాటి అచ్యుత వెంకటరమణారావు, పాతూరి వెంకట్రాజు, దూర్వాసులసత్యం, చెరుకూరి వీరాస్వామి, అప్పాంబేవుల వాగేశ్వర్రావు, అమ్మిరాజు గార్లు వంతో సహాయపడ్డారని శ్రీ కనకం అప్పలస్వామి ప్రకటిస్తున్నారు.

విద్యార్థులకు సహాయపడండి

అమలాపురం, ఆగస్టు 27 వరదల మూలంగా పుస్తకాలు, ఆస్తిపాస్తులు, కోల్పోయి నిరాశలో కొట్టుకుంటున్న విద్యార్థుల సహాయం నిమిత్తం వెంటనే సోదర ప్రజలు, వ్యాపార సంస్థలు, విరివిగ విరాళాలను పంపాలని కోనసీమ కళాశాలకు చెందిన కళాశాల విద్యార్థి యూనియన్ అధ్యక్షులు దామిశెట్టి జయరాంగారు ప్రకటిస్తున్నారు

కాశీ విశ్వవిద్యాలయ ఆంధ్రసంఘ సానుభూతి

కాశీ, ఆగస్టు 26: కాశీ హిందూ విశ్వవిద్యాలయ ఆంధ్రసంఘం వారు నేడు మా సమక్షమై గోదావరి వరదబాధితులపట్ల సానుభూతి ప్రకటిస్తూ తక్షణమే తగు సహాయం చేయాలని మద్రాసు, కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు

వీరాలలో ధన వస్త్ర సేకరణ

వీరాల, ఆగస్టు 30: పట్టణ కాంగ్రెసు సంఘమువారు యితర ప్రముఖులు కలిసి 2000 వస్త్రాలు కొత్తవి, పాతవి, రొక్కం రు 500/-లు, సేకరించి వరదబాధితుల సహాయార్థం ప

మెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లాబోర్డువారి యాజమాన్యములో నున్న యీ దిగువ తూచిన పనులకు క్షోభిత పత్రము లను కాపీ అనుబంధముగా నున్న విద్యార్హత క్షోభిత పనులకు కావలసిన క్షోభిత పద్ధతులను వగైరాలు 1-10 58 తేదీనుండి 30-9-1958 తేదీ అఖరువరకు పట్టణము చేయుటకుగాను సీలు వేసిన మెండర్లు నేర్పుగా 15 9-58 సంగీరం తేదీ సాయంకాలం 4 గంటలవరకు కాకినాడలో తూర్పుగోదావరి జిల్లాబోర్డు ఆఫీసులో తీసుకొనబడును

(1) పెద్దాపురం (2) కత్తిపూడి (8) జల్లపెద్ద (4) రాజానగరం (5) పాడి గట్టుపలి (6) పాతుర్లకోట (7) కిర్లంపూడి (8) దోపకాయలపలి

మెండరు పత్రములు వివరములుగల నోటీసులు మెండరుఫారములు జిల్లా బోర్డుఆఫీసులోను అయా ప్రతిములోను ఉచితముగా దొరకును

జి సత్యనారాయణమూర్తి,
స్పెషల్ ఆఫీసరుగానను
తూర్పుగోదావరి జిల్లాబోర్డుఆఫీసు, కాకినాడ
28 8 1958

తూర్పు రైల్వే

విశాఖపట్నం కొత్త స్టేషన్లలో

చిల్లర తినుబండారములు

వగైరా విక్రయించు కంట్రాక్టు

విశాఖపట్నం కొత్త స్టేషన్లలో టేపీలు, చిల్లర తినుబండారములు, పండ్లు, తాంబూలము, బీడీ, సిగరెటు, పాలకు రు 500/- లైసెన్సు రుసుము చెలించుకొను పరతుపై అమ్ముకొనుటకు లోపలిటివ్ పంపులమండియు, స్థానికంగా యీ వృత్తిలో నుండువారి నుండియు కాంటీకుల నుండియు, సీలు వేసిన కవర్లలో దరఖాస్తులు కోరబడుచున్నవి

దరఖాస్తులు 15 9-58 వరకు జాత్రేరులోని, డిస్ట్రిక్టు ట్రాఫిక్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే, వాల్తేరు వారికి చేరునట్లు పంపబడును

దరఖాస్తుదారుల లోగడ అనుభవము మున్నూర్పిన తగిన ఆధారములు, పూర్తిగా జాబులు చేసికొనవలెను కాంటీకుల లైసెన్సు, కాంటీకుల రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు జాబులు చేసికొనవలెను మరియు దరఖాస్తుదారు విశాఖపట్నం లోనే గాని, విశాఖపట్నం కొత్త పనిమీదనంలోగాని వున్నవారుగా నుండవలెను లేక కంట్రాక్టు యిచ్చినయెడల విశాఖపట్నం కొత్తలో గాని లేక స్టేషన్ పనిమీదనులో గాని నివసింపవలసినదిగా నుండవలెను.

రొక్కంగా రెండు రూపాయిలు గాని, మనియార్డరు ద్వారా రెండు రూపాయలు యెనిమిది ఆణాలు గాని (యూ సి ఎమ్ తిరుగు రాదు) చీఫ్ కాషియరు, తూర్పు రైల్వే, కలకత్తా వారి వద్ద గాని, లేక యే స్టేషన్ నందలి స్టేషన్ మాస్టరుకు గాని చెల్లించి పొందిన రసీదు మను జాబులు చేసి పరతులు పూర్తి వివరములు, కంట్రాక్టు నిబంధనలుగల కాకితము డిస్ట్రిక్ట్ ట్రాఫిక్ సూపరింటెండెంటు, తూర్పు రైల్వే, వాల్తేరువారి ఆఫీసునుండి ఆఫీసుపని చేయు గంటలలో ఉ॥ 11 మొదలు మా॥ 5 వరకు పొందవచ్చును సూపరింటెండెంటు, డిస్ట్రిక్టు ట్రాఫిక్, వాల్తేరు,

ప్రకటన

ఇందుమూలకముగా నుంటూరు జిల్లాలోని అందరు రాజకీయ పార్టీలకు తెలియజేయడమేమనగా, శ్రీ ముద్రాసు గవర్నమెంటు వారిచే జి ఓ 1508 రెవిన్యూ తి 29-5 58 ద్వారా జారీ చేయబడిన పుత్తుల్యలను సరించి దిన దరఖాస్తులు చెయ గోరుచున్నారు వారి దరఖాస్తులను 6 9 58 తేదీనగాని అంతకు లోగాగాని శ్రీ నుంటూరు జిల్లా కలెక్టరు వారికి చేరునటు పంపుకోవలెను పదకు తేదీకి దర్శించిన దరఖాస్తులు విచారించబడవని తెలుసుకోగలరు పదకు గవర్నమెంటు పుత్తుల్యలు రొంతరు ఏరియాలో భూములు పొందిన రాజకీయ పార్టీలకు వర్తించవు

తిరుపతి మ్యునిసిపాలిటీ

తిరుపతి బ్రహ్మోత్సవము 10 9-58 నుంచి తి 19-9 58 వరకు జరగును ఈ ఉత్సవమునకు రాదలచిన యాత్రికులకు తిరుపతి దుట్టుప్రక్కల కలరా ఉన్నదని హెచ్చరించడమైనది ఈ ఉత్సవమునకు వచ్చు యాత్రికులు ఇంటికి చేరుటకు కనీసము వారము దినములు నుండుగా కలరాకు ఇంజెక్షన్ తప్పక చేయించుకొని ఇంజెక్షన్ సర్టిఫికెట్లను తీసుకో వలెను

జె వీరాస్వామి,
మ్యునిసిపల్ హెల్తు ఆఫీసరు

రు 10/- కే సుదీ ఆగును

"ఆల్ఫా"

అమెరికా మాడల్ రేడియోలు ప్రపంచ శ్రేష్ఠాలన్నీ వినేందుకు వీలుగా 3 వేవ్ బ్యాండ్లు గలది, వివరాలకు ఇంగ్లీషులో వ్రాయండి

IMPERIAL RADIO CORP.,
(A P M) L Rai Market Delhi 6

కాస్ట్ అండ్ వర్క్స్ ఎకౌంట్స్ పరీక్ష

భారతీయుని ప్రథమస్థానం

మద్రాసు, ఆగస్టు 31 1958 జూన్ లో కాస్ట్ అండ్ వర్క్స్ ఎకౌంట్స్ ఇనస్టిట్యూట్ (బిటన్) జరిపిన పరీక్షలలో ఇంటర్మీడియట్ తరగతిలో మొదటి స్థానం (ట్రోఫీ) పొందిన వారు ఎ వేణుగోపాలన్ నాయర్ కు వచ్చింది ఇందులో వివిధ దేశాల నుంచి 2334 మంది పాల్గొన్నారు

ఫైనల్ లో కె సంగమేశ్వరన్ నాయర్ కు ట్రోఫీ (శ్రీ పి కె కృష్ణన్ ఉత్తీర్ణుడయినారు

ఫైనల్ పరీక్ష 'బి' పాఠములో న్యాయమైన వారిలో మూడవస్థానం వీరభద్రేశ్వర శర్మ (కాకినాడ), నాదెళ్ళ వెంకట రమణమూర్తి (ఢిల్లీ) ఉన్నారు

ఇంటర్మీడియట్ పరీక్షలో న్యాయమైన వారిలో తిమ్మరసయ్య మైలారయ్య (బెంగుళూరు), గరిమెళ్ల శ్రీ కరణకర్మ (బొంబాయి), కె జి విశ్వనాథన్ (మద్రాసు) ఉన్నారు ఇంటర్మీడియట్ మొదటి పార్టులో నెగ్గిన వారిలో తంగిరాల వెంకట రామమూర్తి (జంషెడ్పూర్), పంచెర్లు స్వామి నాథరెడ్డి (మద్రాసు) ఉన్నారు రెండవ పార్టులో ప్రబంధం లక్ష్మణాచార్ (బెంగుళూరు), జి వి వాడికర్తి (బెంగుళూరు) నెగ్గారు.

స్కూల్ ఫైనల్ ప్రశ్నాపత్రాల ముద్రణ

ప్రభుత్వంపై 31 వేల రూపాయలకు దిక్రీ

మదరాసు, సెప్టెంబరు 1 డయోసీషియన్ ముద్రణాలయం అధినేతలైన యునైటెడ్ సొసైటీ ఫర్ క్రిస్టియన్ లిటరేచర్ అనే సంస్థవారు తమ ముద్రణాలయంలో 1947 సం లో ముద్రితమైన 159 యస్ యస్ యల్ సి పరీక్షాపత్రాల ముద్రణ ఖర్చుకు అయినవిలు మొత్తము రూ ప్రభుత్వం నుండి బిడ్డీలో పహా 30849 2 0 లను రాబట్టుకొనేందుకు మదరాసు హైకోర్టులో దావాలు చేసిన దావాలో న్యా॥ రామస్వామి గౌండర్ గారు మదరాసు ప్రభుత్వంమీద డిక్రీ నొసగుచూ యీ దినం తీర్పునిచ్చారు

డయోసీషియన్ ముద్రణాలయం లో ముద్రితమైన యస్ యస్ ఎల్ సి పరీక్షా పత్రాలకు డబ్బు చెలించమని వాది ప్రభుత్వమును కోరగా 1947 లో కొన్ని పరీక్షాపత్రాలబయట పడటానికి ముఖ్యంగా డయోసీషియన్ ప్రెస్సు పనివారే కారణులని, వారిమీద క్రిమినల్ దావా పరిష్కారమై యీ ఉదంతమందు ముద్రణాలయం బాధ్యత చేబుకొనేవరకు చిల్లు మొత్తం యివ్వడానికి లేదని మదరాసుప్రభుత్వం వాదికి తెలియచేసింది ఆ ప్రతివాదులు తమకు రావలసిన మొత్తము నకు యీ దావా వేసారు హైకోర్టులో దావాలు చేసారు. న్యా॥ రామస్వామి గౌండర్ గారు యీ దావా తీర్పునిస్తూ డయోసీషియన్ ప్రెస్ పనివారు లోపము తమముగా పరీక్షా పత్రాలను బయట బహిరంగపరచినందుకు వారు మాత్రం బాధ్యులౌతారుగాని ముద్రణాల యాధిపతులు అందుకు యేరీతిగా బాధ్యులు కాగలరో తమకు అరం కావడం లేదని అభిప్రాయం తెలుపుతూ ముద్రణాలయంవారు కోరిన ప్రకారం మదరాసు ప్రభుత్వంమీద డిక్రీని మంజూరు చేశారు మదరాసు ప్రభుత్వం యీ బిల్లు తాలూకు లెక్కలు క్రింద యిచ్చిన రు 10 వేల పైచిలుకు మొత్తానికి ఒక లెక్కు మొత్తము తో డిక్రీలో తగ్గించడమైంది

ఆంధ్రవిశ్వ విద్యాలయం యం యస్ సి పట్టం

వాల్తేరు, ఆగస్టు 28 ఆంధ్రవిశ్వ విద్యాలయంవారు యస్ రమణరావు (బి యస్ సి ఆనర్సు) యస్ బాలకృష్ణమూర్తి (బి యస్ సి ఆనర్సు), ఆర్ వైద్యనాథశర్మగార్లకు వారివారి ప్రత్యేక వ్యాసాలపై యం యస్ సి పట్టం ప్రసాదించారు. నుగ్గురికీ మొదటి తరగతే ఇచ్చారు

ఏరువక్కూరు హిందూపాఠశాల

తిరువళ్ళూరు, సెప్టెంబరు 1 హిందూ పున్నతి పాఠశాల వ్యవస్థాపకుని జ్ఞాపకదినోత్సవం విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీమతి డి సి శ్రీనివాస్ గారి అధ్యక్షతన ఆగస్టు 29 న జరిగింది ఈ సందర్భంలో గత సంవత్సరం నుంచి మార్కులు సంపాదించిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు వృత్తివిద్యాటికా ప్రదర్శనాలు జరిగినవి విద్యార్థులకు విందు జరిగింది

'రక్షణశాస్త్ర వ్యవస్థలో విదేశీయులు లేరు'

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: భారత రక్షణ శాస్త్రవ్యవస్థలో విదేశీయులెవ్వరూ ఉద్యోగులుగా లేరని ప్రధానమంత్రి నెహ్రూ ఇవాళ ప్రజాసభలో తెలిపారు

రాష్ట్రాలమంత్రి కట్టూ కాశ్మీరులో కయ్యూనిజపక్ష అభివృద్ధి విషయం భారతప్రభుత్వం ఇంతవరకూ 325 68 లక్షల రూపాయలు ఖర్చు చేసిందని చెప్పారు ఇందులో ఎక్కువ జయూ-పాక్ కోటరోడ్డు కే అయిందట.

కర్నూలు దొమ్మీకేసు ముద్దాయిలు

పూచీకత్తులపై జామీను

హైకోర్టు అనుమతి

మదరాసు, ఆగస్టు 31 కర్నూలు బందిపోటు కేసులో ముద్దాయిలైన 24 మందికి కర్నూలు ఆసిస్టెంటు సెషన్సు జడ్జి చెరీ రయోండ కకపకత్తు సెంగిరి వారిని మదరాసు హైకోర్టులో న్యా, పోనుసుందరం గారు చెరీ వెయ్యి రూపాయలు వ్యక్తి పూచీయును మరి యిద్దరినుండి రూ 500 పూచీలను కోయిల కుంట్ల స్టేషనరీ ఎల్ కుమ్మ స్టేటుకు త్రిప్తికరమైన రీతిగా యిచ్చే పరతుపై బెయిలు యిచ్చారు

1953 సంవత్సరాంతరము వనములూరు సురమూరి మరి 38 ముద్దాయిలు యింకా మరికొందరితో కలిసి కర్నూలు జిల్లాలోని అర్జునాపురం అనే గ్రామమందు వెంకటరెడ్డి అనే ధనిక భూస్వాము యింటిమీద కాకుండా విద్య యింటి తిలుపులను పగులగొటి యింట్లో ఉండిన జోన్నపంటా దోపిడి చేసినట్లు వారిమీద అభియోగం తేబడింది కర్నూలు ఆసిస్టెంటు సెషన్సు జడ్జి కేసును విచారణ చేసి ముద్దాయిలు దొపిడిచేరం చేసినారని అభిప్రాయానికి వచ్చి అందరికి చెరీ రయంత్సరాల కఠినశిక్ష విధించినారు-ముద్దాయిలు హైకోర్టులో అపీలు చేయగా న్యా, పోనుసుందరం గారు అపీలును దాఖలు చేసుకొని ముద్దాయిలకు పైన తెలిపిన పరతులమీద బెయిలు యిచ్చారు-

శ్రీ పి రామారెడ్డి శ్రీ కే సుబ్రహ్మణ్య రెడ్డిగార్లు ముద్దాయిల తరఫున హాజరై వాదించారు.

మద్రాసు మార్కెట్

వేరుశనగ వ్యాపారం

మదరాసు, ఆగస్టు 31: వేరుశనగ పప్పు రాశి వర్తకాలల్లో స్తంభించి నందున వ్యాపారం స్తబ్ధంగా ఉండింది మదరాసులో జామకముగా బారువు 1 కి రూ 224/225 ప్రాంతాన ధర నూత్రం ఉంటూ వచ్చింది ప్రధాన శీతకాల పంటబోరిలు చాలావరకు పూర్తిఅయినవి.

మామిడి ధరలో కొంతవరకు జాగాలాభం చేకూరిన కారణాన ఆంధ్ర వర్తకులు మదరాసునుండి రెడీగా కొనుటకు ఉన్నారు అందుచేత ధరయను స్థిరముగా ఉంటున్నది రెడీ నూత్రం గత పోమవారం రూ 455 (బాదుక) లతో ప్రారంభమై బూజారంవాడు రూ 451/452 లకు తగి, తిరిగి వారాంతమున రూ 455 ముగిసింది

తోళ్ల వ్యాపారం

వారాంతం సెలవుల కారణంగా స్థానిక తోళ్లమార్కెటులో వ్యాపారం మందంగా నుండి కొద్ది లేరాలు జాగినవి ధరలు మాత్రం నిలుకడగా నుంటూ వచ్చాయి. పదునుచేసిన మేక తోలు ధరపాను 1 కి 2 నుండి 4 వరకు తగింది

ద్రవిడకజకం వలంటీర్ల శుశిక్షలు

మదరాసు, సెప్టెంబరు 1: ద్రవిడ మున్నేత్ర కజగం వాయకుడు శ్రీ సి యన్ అణ్ణాదురైకిని మరి పలుగురకును వారలు ముఖ్యమంత్రి భవనంవద్ద సత్యాగ్రహం చేసిన నేరముక్కై రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు శ్రీ యం ఎ వెంకట్రమణనాయుడుగారు చెరీ రూ 500 జరిమానాయును కొట్టువారు లేచే వరకు శిక్షయును విధించారు జరిమానా చెల్లించని పక్షంలో 8 మాసాల విడిఖైదు అనుభవించవలసిందిగా మేజిస్ట్రేటు ఉత్తరవుచేశారు ముద్దాయిలు జరిమానా చెల్లించుటకు విరాకరించి ఖైదు అనుభవిస్తామన్నారు

* * *

మదరాసు, ఆగ 31 గయ జిల్లాలో కలరా వున్నట్లు తెలిసినందున సెప్టెంబరు 28 నుండి అక్టోబరు 7 వరకు గయలో జరిగే ఎర్రపక్షమీ లాపమీ శ్రీ యాత్రికులు కలరా నిరోధక టీకాలను వేయించుకొని సర్టిఫికేటు తీసుకొని వెళ్లాలని ప్రజారోగ్య డైరెక్టరు నేడు ఒక ప్రకటన చేశారు

* * *

ఆంధ్ర సేవాదళం శిబిరంబద్ద శ్రీ జి యస్ మూర్తిగారి అధ్యక్షతనిన్న జరిగిన ఒహీరంగసభలో గోదావరి వరదబాధితులకు బరిగిగా సహాయపడవలెనని విజ్ఞప్తి చేశారు శ్రీ పైడిపాటి సింహాచలంగారు గోదావరి వరదలవల కలిగిన దుస్థితిని వివరించారు శ్రీ యం వి రామచంద్రన్ గారు వందనము అర్పించారు

సహకారభూమి తనఖాబ్యాంకుల మహాసభ

భూమి తనఖాబ్యాంకుల 24 వ వార్షిక మహాసభ శుక్రవారం సెప్టెంబరు 6 వ తేదీ, మధ్యాహ్నం 2 30 గం మైలాపూర్ లజ్ వండలి కేంద్ర సహకారభూమి తనఖాబ్యాంకు భవనములో జరుగుతుంది మదరాసు ప్రభుత్వ సహకారశాఖా మంత్రి శ్రీ డి జంబయ్యగారు సహకారానికి ప్రారంభోత్సవం చేయుటకు దయతో అంగీకరించియున్నారు శ్రీ భోగరాజు వెంకటరత్నంగారు అధ్యక్షత వహిస్తారు

రమణమహర్షి పూజ

శ్రీ రమణమహర్షి పూజ, వేదపారాయణం సెప్టెం 3 వ తేదీ మా॥ 6 నుండి 8 గం వరకూ తమణీ నిలయం నెం 10 విజయరాఘవాచారిరోడ్డు తి నగరాయ వద్దకుగా జరుగుతుంది.

పరిశ్రమలకు, క్షయ వ్యాధికీగల లంకె

రాజ్యసభలో ఆరోగ్యమంత్రిజీ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: పారిశ్రామిక కార్మికులకు క్షయరోగం అంటరించటానికి సంబంధించిన పరిస్థితుల గురించి కలకత్తాలోని అఖిల భారతీ ప్రజారోగ్యపారిశుద్ధ్యసంస్థదత్తాంశాలు జరుపుచున్నదని ఆరోగ్యశాఖామంత్రి రాజకుమారి అమృత్ కౌర్ ఇవ్వాళ రాజ్యసభలో తెలిపారు 1937 42 మధ్య జరిగిన ఒక పరిశీలనను బట్టి పరిశ్రమలు ఎక్కడ ఎక్కువగా వుంటే అక్కడ ఈ వ్యాధి బలంగా వున్నట్లు తెలింది ఒక జూట్ ఫాక్టరీ 10 లేక 15 మైళ్లదూరంలో వున్నవారిలో కంటే దాని పరిసరాల్లో వున్నవారిలో ఈ వ్యాధి ఎక్కువగా కనిపించింది 1950 డిసెంబరునుంచీ ఈ సంస్థం పనూహాంమీద ఎక్స్ రేలు తీసి చూస్తున్నది

11,800 మందిని అటా పరీక్షించగా నూటికి 4½ మందిలో గుండె కాయలో బైపరిక్యం కనిపించింది ఈ పరిశీలన జూట్, అగ్గిపెట్టెలు, పొగాకు, పెట్రోలు నిలువ పరిశ్రమలలో చేయబడింది గ్రామాలలో క్షయకనిపించిందంటే అందుకు కారణం అగ్రామం పరిశ్రమలు గల పటణాలకు దాపున వుండటంవల్లనే అనీ, అయితే అది దూరం మీదకంటే రాకపోకల ఎక్కువ తక్కువలమీద అధికంగా ఆధారపడుతుందనీ తెలిసింది పొగ్గగనుల బ్రోంతిలో పర్వేశ్వరలో ప్రారంభించాకలదు అని ఆమె తెలిపారు

క్షయ నిర్మూలనకు సమగ్ర పథకం

శ్రీనగర్, ఆగస్టు 31: కాశ్మీరులో క్షయరోగనిర్మూలనకు ఆరోగ్యశాఖవారు సమగ్రమైనపథకం తయారు చేస్తున్నారు ప్రణాళిక వలన తీసుకుంటున్నారు త్వరలో ఈ వ్యాధి నిర్మూలనకు సంస్థానమంతట కార్యక్రమం ప్రారంభమవుతుంది

ప్రాథమిక విద్యావ్యాప్తికి సరికొత్త పథకం

బ్రోచ్ జిల్లాబోర్డు కృషి

బ్రోచ్, ఆగస్టు 31 బ్రోచ్ జిల్లా పాఠశాల బోర్డువారు ప్రాథమిక విద్యావ్యాప్తికి ఒక సరికొత్త పథకాన్ని ప్రారంభించారు జిల్లా లోతట్టు కొండ ప్రాంతాలలో వెనకబడివున్న గ్రామాలకు సంచార పాఠశాలలను పంపే యేర్పాటుకూడా ఈ పథకంలో వున్నది

ఈ పథకం మూలమున ప్రాథమిక విద్యపొందే సౌకర్యం యిప్పుడు బాగ కలలేని అన్ని గ్రామాలకు లభిస్తుంది 8 మేలమంది ఉపాధ్యాయులకు పని కల్పిస్తుంది 657 గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు యేర్పడతవి.

ఈ ప్రాంతంలో చాలా గ్రామాలు 700 కంటే తక్కువ జనాభా కలిగి వున్నాయి ప్రభుత్వ నిబంధనల ప్రకారం వాటిలో పాఠశాలవుండ వీలు లేదు 40 విద్యార్థులు లభించే ప్రదేశాలలో ఈ బోర్డువారు పాఠశాలలు స్థాపిస్తారు ఉపాధ్యాయులకు నెలకు 40 రూపాయలు స్టయిపెండు యిస్తారు ఈ పథకంయొక్క వ్యయం 27,500 వీలలకు విద్య లభిస్తుందని ఆశిస్తున్నారు

వయోజనులను విద్యావంతులనుగా చేసే సాంఘిక ప్రచారోపాధ్యాయులకు నెలకు 40 రూపాయలు యిచ్చి వారిద్వారా విద్యావ్యాప్తిచేయించే యేర్పాటు గూడా ఈ పథకంలో వున్నది

రైల్వే చట్టసవరణ బిల్లు

స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1 నేడు స్టేట్స్ కౌన్సిల్ రైల్వే చట్టసవరణ బిల్లును ఎతిపాదించబడిన స్వరూపంలో ఆమోదించింది ఇంటర్మీడియెంట్ సిబ్బంది ఏ వాగంలోను ఎని చేయవలసి గరిష్ఠపరిమితిని 75 గంటలనుంచి 60 గంటలకు తగించాలని పి సుందరయ్య కె ఎల్ నరసింహంగార్లు ప్రతిపాదించిన సవరణ వీగిపోయింది (80 15)

స్వాతంత్ర్యోద్యమ చరిత్ర గ్రంథం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర గ్రంథానికి బలమైన పనూహాచారాన్ని సేకరించవలసిందిగా వివిధసంస్థలకు వ్రాయడమైనదనీ, వివిధరాష్ట్రాలలో ఇందుకు సంఘాలు ఏర్పడవలసినవనీ, పనూహాచారం అంతా సేకరించాక చరిత్రను తయారు చేసేందుకు ఎన్నికగన్న వారిని నియమిస్తారనీ ప్రధానమంత్రి నెహ్రూగారు ఇవాళ ప్రజాసభలో తెలిపారు బొంబాయి, సౌరాష్ట్ర, వింధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ మధ్యభారత్ హైదరాబాదు, రాజస్థాన్ ఒరిస్సా పశ్చిమబెంగాల్, మణిపూర్, అస్సాం, కూచు కచ్చిలలో ఇటువంటి సంఘాలు ఏర్పడినవని డిప్యూటీమంత్రి కె డి మాలవీయ తెలిపారు.

గ్రంథాలయోద్యమానికి పెద్ద దెబ్బ

ప్రకాశరెడ్డిగారి మృతికి పాతూరి నాగభూషణంగారి సంతాపం

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి పాతూరి నాగభూషణం గారిలా ప్రస్తావించారు —

ఆంధ్రరాష్ట్ర ఏకీకరణం నిశ్చయమై విశాలాంధ్ర కొరకు ప్రయత్నాలు ప్రారంభమవుతున్న సమయంలో లూజ్యులు శ్రీ సురవరము ప్రకాశరెడ్డి గారి మరణం ఆంధ్రదేశానికి తీరని నష్టమని చెప్పక తప్పదు

రాజకీయాల కంటె సారస్వత కృత్యములు వీరికి చాల ప్రియమైనవని గ్రంథకర్తగా, ప్రకాశకుడుగా పత్రికా సంపాదకుడుగా, విమర్శకుడుగా, పరిశోధకుడుగా వీరు తెలుగు జాతికి చేసిన సేవ గణనీయమైనది ఆంధ్ర గ్రంథాల యోద్యమాభివృద్ధికి కూడ వీరు పలుముఖముల పాటు పడినారు వీరు తెలంగాణములోని అనేక గ్రంథాలయాల వార్షికోత్సవాల కధ్యక్షతకు వహించి, పలువురు కార్యకర్తలకు గ్రంథాలయ నిర్వహణకు సంబంధించి చక్కని సూచనల నిచ్చుచుండిరి 'గ్రంథాలయోద్యమము' అను చిరుపొత్తము కొక్కదానిని వీరు వ్రాయగా దేశోద్ధారక గ్రంథమాలవారు ప్రచురించిరి క్రొత్తగా గ్రంథాలయాలను ప్రారంభించి నడపువారికి గ్రంథములోని విషయములు కూడగ ఉపకరించునని ఇటువల 'యువజన విజ్ఞానము' అను పేరట వీరు ప్రచురించిన గ్రంథము వయోజన విద్యావ్యాప్తికి చక్కని సాధనమని చెప్పవచ్చును

1942 వ సం నుండి ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘముతో వీరికి నున్న హితసంబంధ మేర్పడినది 28 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ వీరి అధ్యక్షతను 1942 మే 27, 28 తేదీలలో తెనాలి తాలూకా పెదపాలెములో జరిగినది 28 వ 42 వ తేదీన వీరు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘాల పాధ్యక్షులుగ ఎన్నుకోబడిరి తగాదా వీరు పేటివరకు ఈపదవిలోనుండినుంచు కార్య కలాపాల కనేక విప్లవములుగ తోడుపడుచు వచ్చిరి 1946 మార్చి 1, 2, 3 తేదీలలో రాజా బహద్దరు వెంకట రామారెడ్డిగారి అధ్యక్షతను అలంపూరు తాలూకా కొత్తూరులో జరిగిన 26 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ విజయమునకు వీరి కృషియే కారణము ఈ మహాసభ నిర్వహణ బాధ్యతను వీరు పూర్తిగా పైన వేసుకొనిరి

1948 వ సంవత్సరారంభ మను నుండియు వీరు "గ్రంథాలయ సర్వస్వము" సంపాదకులుగ నుండి దీని నిర్వహణకు తోడ్పడు చున్నారు శ్రీ కొమ్మ సీతారామయ్యగారు 1946 వ సంవత్సరములో స్థాపించిన ఆంధ్ర గ్రంథాలయ ట్రస్టు ధర్మకర్తలలో వీరొకరు మదరాసు పౌర గ్రంథాలయముల చట్టమునకలన కలిగిన అనుభవమును పురస్కరించుకొని దీనిలోని లోపములు లేకుండా హైదరాబాదు కొక గ్రంథాలయ శాసనాన్ని తయారు చేసి అదివట్టి అసెంబ్లీలో ప్రవేశపెటు యత్నములో వీరుండినారు తమ చిత్త శాసనాన్ని ముందు 1958 సెప్టెంబరు 18, 19 20 తేదీలలో జనగామలో జరుగనున్న 25 వ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభలో ప్రతిపాదించి ఏకగ్రీవముగా నమోదవలసి నదిగా తెలుసుకొనవలెననుకున్నారు ఇంతేగా విధి వేరుగా తలంచుటచే వారిసేవ మనకింక లభించుట కవకాశము లేకుండ పోయినది అవసరమైన సమయంలో వారిని కోల్పోవుట గ్రంథాలయోద్యమ విద్యా హితుల దురదృష్టము రెడ్డిగారి కుటుంబమునకు, బంధు మిత్రులకు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ పక్షమున వారి హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుకొనుచున్నాను

సురవరం ప్రతాపరెడ్డిగారికి

పత్రికా రచయితల జోహార్లు

పత్తేపల్లి, ఆగస్టు 27: పత్తేపల్లి తాలూకా పత్రికా రచయితల సంఘ కార్యవర్గం నేడు శ్రీ పాలిలాల గోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన సమావేశమైనది శ్రీయుతులు - కే వీరయ్య చౌదరి, కొల్లా కృష్ణారావు గార్లు ప్రతిపాదించిన ఈ క్రింది తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించారు

తెలంగాణా ఆంధ్రోద్యమ నిర్మాతలలో ముఖ్యులై ఆంధ్రదేశానికి అమూల్య సేవజేయుటయే గాక ఆంధ్ర సాంస్కృతిక చరిత్రను రచించిన ప్రముఖాంధ్ర రచయిత కాయకుడు అయిన శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారి అకాల మరణమునకు విచారించుతూ వారి కుటుంబమునకు సానుభూతి తెలియచేస్తున్నాము

"ఇటీవల వచ్చిన గోదావరి వరదల కారణంగా నిరాశ్రయులై కట్టుబట్టలు తప్ప తిండి లేక అనేక బాధలు పడుచున్న తోటి సోదరులకు తక్షణం సహాయం జేయవలసినదిగా కోరుతూ విరాళ మివ్వదలచిన దాతలు వేరుగా గాని, ఈ సంస్థాధ్యక్షులని ద్వారాగాని పంపవలెనని విజ్ఞప్తి చేస్తున్నాము"

రాజమండ్రి, ఆగస్టు 30: రాజమండ్రి టవున్ పోలీస్ ఎస్ ఐ కె ఇబ్రాహీంగారు యీ నెల 28 వ తేదీన పాలకు గాలపూలా స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. (స్వ వి)

ప్రస్తుత తెలుగు సాహిత్య స్థితిగతులు

బెంగుళూరి తెలుగు సాహితీ సమితిలో దుగ్గిరాల వారి వివరణ

బెంగుళూరు, ఆగస్టు 28: మొన్న బుధవారం దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు పూర్వపు తెలుగు సాహితీ సమితి పక్షాన సభ్యులతో ఇష్టాగోష్ఠి జరిపారు ఆ సందర్భంలో వారు మాట్లాడుతూ, ఇక్కడి నిరాడంబరమైన వాతావరణంలోకూడ సమితి సభ్యుల్లోని ఉత్సాహం ప్రశంసనీయం అన్నారు సమితి అభ్యున్నతికి చేయగల నిర్వచనలనేవి బాధ్యతే పౌరులందరివీనా ఉన్నదన్నారు ఆనంతరం గోదావరి వరదల్ని గూర్చి చెబుతూ "ప్రకృతి ప్రదర్శించిన ప్రళయం, ప్రకోపం, విలయం ఎంతో కఠినంగా తోచినా భగవదనుగ్రహం యిడి ఉన్నదనిన్ని ప్రవాహంలో కొట్టుకుపోతున్న ఒక పసుబిడ్డ సంరక్షణం బడుటకు యిది తార్కాణమనిన్ని వారన్నారు ఆ తరువాతి "పంక్తులందరూ జాయకుతే, వారను చదువుగా నుండుట కంగీకరింపరు" అన్న మహాస్కుడి కాక్యాల్ని ఉట్టాటిస్తూ, తమిళుల విశిష్టత్వం దీని కెంతి వ్యతిరేకంగా ఉన్నదో తూటాడైనా మనం గ్రహించాలనిన్ని, అందువల్లనే కేంద్రంలోకూడ మనవాళ్ళు ఏకముఖంగా ఎలుకక పోతున్నారని అన్నారు ఈ పరిస్థితులు మారకపోతే రాష్ట్రాంతర రాష్ట్రాంతరం మన భిన్నత్వం తా అనూహ్యమే కనిపిస్తుంది గాని విందు పూర్తిమ గోచరించదని పలికారు మన రాష్ట్రం పడపడంలో మనం తప్పట మంగలం చేస్తే యితర రాష్ట్రవాదుల దూషణలకు సరియా కాకుండకూడ వారన్నారు

అనంతరం, ప్రస్తుత తెలుగు సాహిత్యసితి గతుల్ని గూర్చి ముచ్చటిస్తూ 'ఇంటూబయటా మూడా మన సాహిత్యంపట్ల విరసభావం హెచ్చిం'దనీ, 'మధుర తి మధురమూ, కఠిన కుసుమ పేశలమూ, మంజులమూ, మనోజ్ఞమూ ఐన సంస్కృతిభావ యీవాడు మృతభావగా ఎన్నబడుతోందని చెప్పకుని గర్వపడకగ మన విద్యాన వికాస సంస్కృతి కంటికీ సంస్కృతి మేమార్గి శ్రీ, సంస్కృతం తీసివేసి మనకు భావ లేలేవు-విద్యాసంలేదు-వికాసంలేదు హైందవజాతి లేదు వి దేశీయం లెందరో ఎన్నిసార్లో మన దేశముపై దండెత్తినారు-దోచుకున్నారు ధ్వంసం చేశారు కాని వీటి వన్నిటినీ ధ్వంసం చేసి ఆక్రమణ దాడులలోని సంస్కృతినిమాడ తనలో జీర్ణించుకుంది హిందూమతం అలాంటి అజరామరమైన సంస్కృతిలోనికి మన ఆంధ్రం ఆంధ్రపాహిత్యజ్యోతిని ఆరోజాల్లో పూర్వపు రాజులు కొడిగట్టి ఆరిపోకుండా పొదుగుతూ కాపాడుతూ వచ్చారు ఈవాడు రాజ్యం, భాష, సాహిత్యం ప్రజలది దుర్వ్యవహారాలు, పరస్పర ఓడల యిత్యాది వైపరీత్యాల కు తావీయక మన జీవాన్నీ, రాజ్యాన్నీ, భాషనూ, సాహిత్యాన్నీ పదిలంగా కాపాడుకోటానికి ప్రతిజ్ఞ దీక్ష వహించాలి కాని ఆంధ్రులలో 'దీక్ష' కన్పించదు "ఇతర గ్రంథాల్ని ఎరువు తెచ్చుకొని చదవటం పాపం" అని బెంగాలీలో ఒక సామెత వాడులలో ఉందిట అట్లాగే మనం కూడా మన సాహిత్యాన్ని మనోన్నతి శిఖరాలకి కొనిపోవాలి" అని వారన్నారు

సభకు సమితి ఉపాధ్యక్షులు జయంతి శ్రీరామమూర్తిగారు అధ్యక్షత వహించి పరిచయ వాక్యాలు ఎలికారు సమితి కార్యదర్శ

"తెలుగు సంక్షిప్తలేఖనాన్ని, టైపు యంత్రాన్ని ఒక ప్రమాణానికి తేవాలి"

రాజోయే ఆంధ్రప్రభుత్వానికి శ్రీ కొడాలి ఆంజనేయులుగారి సూచన

అఖిలాంధ్ర సంక్షిప్తలేఖకుల మహాసభలో అధ్యక్షోపన్యాసం

విశాఖపట్నం, ఆగస్టు 31 "అర్థిక శక్తిగల రాష్ట్రాల ప్రజలూ ప్రజాప్రతినిధులూ సాంఘిక వైజ్ఞానిక విషయాలతో ముఖాభివృద్ధి పొందిన ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు సంక్షిప్తలేఖనమను (షార్టుహాండు) పరమావధి తీసుకనిరావలసిన బాధ్యతప్రభుత్వముపై తన్నది దేశంలో హిందీ భాషను ప్రవహింపజేస్తే తిక్కన అన్నట్లు తెలుగు మాతృభాషగా గలవారు తమ తెలుగు భాషను మరుస్తారు. ఆంధ్రా పైనోగ్రాఫరులు యీ సమస్యను అరుపుతున్నారు. దీనికు వారి దూరదృష్టిని అభినందించవలసి ఉంది. ఇటువంటి సమస్యలు వేసుకొని విద్యలో ప్రవీణులైన వారిని అధ్యాపకులుగా చేసికొని ఉంటే ఎంతో బాగుండి ఉండేదేమో! అయినా వారి విచక్షణ జ్ఞానాన్ని శంకించడానికి వాకర్తలేదు.

తెలుగు షార్టుహాండు కాని టైపు రైటింగు కాని, ఆంధ్ర రాష్ట్రాన్నంతా పెంపొంది ఈ రాష్ట్రపరిగతి వహించి ఉండవలసింది. దూరదృష్టిగల గాంధీజీ వాయుకత్వం క్రింద పడిపడిన స్వరాజ్యోద్యమంతోపాటు హిందీ భాషా ప్రచారం కొనసాగి ఉండకపోతే, పేడది మన జాతీయభాషగా పరిణతిపొందుతుండేదేకాదు ఇలా ఆలోచనల తెలుగుషార్టుహ్యాండు, టైపురైటింగులను గూర్చి ఇంచుమించు ఇరవై సంవత్సరాల క్రిందటే ఇంకా కృషి జరగకపోవడం వారి తప్పుగా చెప్పడం వారి ఉద్దేశం కాదు కొంతమంది ఉత్సాహవంతులే విషయంలో కృషి చేయనే లేకుండా కృషి చేశారు కాని ప్రభుత్వాదరణము కాని ఇతర ప్రజాసంస్థల ఆదరణము కాని లేకపోయినందున వారి కృషి నిరుపయోగమైన విప్పవలె ఉండి పోవలసి వచ్చింది కనుక తెలుగుషార్టుహ్యాండు టైపురైటింగు పూర్వచరిత్ర ఇక్కడ సంగ్రహంగానైనా చెప్పడం సముచితమని భావిస్తున్నాను.

తెలుగు షార్టుహాండ్ చరిత్ర

ఈ విద్యల పూర్వచరిత్ర సుమారు 38 సంవత్సరాల క్రిందట భారతి స్వాతంత్ర్యోద్యమము పూర్ణ జ్యోతి మహాత్మా గాంధీ వాయకత్వం క్రింద పడుతున్నా అసహాయోద్యమంలో ఆంధ్రవాయకులు తమ అవధిలో వాగ్దోరణితో నిరంతర ప్రచారం జరిగించిన రోజులవి. అట్టివారి ఉపన్యాసాలను వ్రాసుకొని నిమిత్తం అప్పటికి పెలూరు పోలీసుట్రయినింగు పాఠశాలలో షార్టుహాండ్ అధ్యాపకులుగా నున్న శ్రీయస్ శ్రీనివాసరావుగారు ఇంగ్లీషులోని "పిట్ మన్" పద్ధతి ననుసరించి ఒక తెలుగుషార్టుహాండు గ్రంథమును వ్రాసి ఉండినటూ అది మద్రాసుప్రభుత్వంవారి సహాయసహకారములతో వారి అధికారము క్రింద ముద్రింపబడినటూ తెలుస్తున్నది కాని యితర సంస్థలలో ఎక్కడా తెలుగుషార్టుహాండ్ కొంతమాత్రమూ ప్రోత్సాహము లేకపోవుటచే అది అంతగా అప్పట్లో విల్లడికిరాలేదు కాని కొంతమంది మాతృభాషాభిమానము బల్లపైతే మేము లేక దాని భావి ప్రాముఖ్యతను గురించిచందువలన నేమి దానియందు అభిరుచి కలిగించుకొని ఆ విద్యయందు ప్రావీణ్యమును గడింప తలపెట్టినారు. అయితే శ్రీనివాసరావుగారు రచించిన గ్రంథము అప్పటికప్పుడే అచ్చులో లేక పాఠ్యగ్రంథములు సులువుగా లభింపలేదు ప్రభుత్వమువారుమాత్రం యీ తెలుగు షార్టుహాండ్ పరీక్షలు జరుపుతూనే ఉన్నారు అది కొంత మేలయినది అందువలన నే కొంతమంది యీ మూల గ్రంథములో కొన్ని మార్పు లవసరమని గ్రహించి వాటి సవరింపు ప్రయత్నించడం జరిగింది. అటే కృషి చేసిన వారిలో కీ శే ఉపాధ్యాయ విశ్వబాధంగారు శ్రీ పారుపూడి సత్యనారాయణగారు ఈరంకి సూర్యనారాయణగారు ఇంకా మరికొందరు కూడా ఉండవచ్చును మాకు తెలియక వారి పేరులిక్కడ ఉదహరించకపోయినందుకు విచారపడుతున్నాము కాని తగు ధనసహాయము లేకపోవుటచే యీ గ్రంథములు కూడా ముద్రింపబడలేదు కాబట్టి పాఠ్యగ్రంథము లేకుండానే ఆ విద్యయందు తీరులైన కొందరి సహాయంతో విద్యార్థులు తెలుగుషార్టుహ్యాండు నభ్యసించవలసివస్తున్నది అందువలన యీ ఆంధ్ర కాలేజీలలో గాని, హైదరాబాదులో గాని, పట్టణములలో గాని తెలుగులో ప్రసంగించినవెడల వారి ఉపన్యాసములను క్రమముగా షార్టుహాండు తీసుకోగలిగిన సమర్థులు లభించడం సంక్లిష్టమైనది

ప్రభుత్వ బాధ్యత

అర్థిక రాజకీయ జాతీయ వైజ్ఞానిక విషయాలలో సర్వతోముఖాభివృద్ధి పొందనున్న ఆంధ్ర రాష్ట్రంలో యీ తెలుగు షార్టుహాండు పరిమాణిక తీసుకొని రాలేకపోతే అర్థిక పరిస్థితులలోను, రాజకీయ పరిస్థితులలోను మాత్రం తెలుగు ప్రజలకు సాంఘిక వైజ్ఞానిక శాస్త్రోపన్యాసములను, సాహిత్యోపన్యాసములను తాత్విక వైజ్ఞానిక శాస్త్రోపన్యాసములను కూడా సుక్రమంగాను సక్రమంగాను వ్రాయగలిగిన సమర్థులే విద్యలో తయారుకావలసి ఉన్నారు కాబట్టి ప్రభుత్వం వారు ఇదివరకే విద్యలో కొంతకృషి చేసిన వారితోనూ, ఆయా శాస్త్రములంగు ప్రవీణులైన వారితోనూ ఒక కమిటీని వెంటనే ఏర్పాటు చేసి తెలుగు షార్టుహాండ్‌కు సంబంధించిన ప్రస్తుత గ్రంథములలో అవసరమైన యోచన సవరణలు చేసి, ప్రమాణగ్రంథముగా తయారుచేసి దానిని పాఠ్యగ్రంథముగా ఏర్పాటుచేసి తగినశిక్షణ కేంద్రములను నిర్మించిన మీదట ప్రభుత్వ కార్యాలయములలోను, ఇన్సూరెన్సు కంపెనీలు బ్యాంకులు, వాణిజ్య సంస్థల వారి శ్రామిక కార్యాలయములు, పత్రికా కార్యాలయములు, విశ్వవిద్యాలయములు, కళాశాలలు, మొదలగు సంస్థలలోను కావలసినంతమంది తెలుగు పైనోగ్రాఫర్లు లభింపరు. పైనోగ్రాఫర్ల ప్రాముఖ్యతను గూర్చి ప్రస్తుతం ముఖ్యప్రదేశ గవర్నరుగా నున్న డాక్టరు ఎల్లాభిగారు తిరువనంతపురంలో వివరించి ఉన్నారు

తెలుగుటైపు రైటర్లు'

మన ఆంధ్ర రాష్ట్రానికి తెలుగు షార్టుహాండు ఎంత అవసరమో తెలుగు టైపు రైటర్ల నిర్మాణం కూడా అంత అవసరమున్న సంగతి వేరుగా చెప్పనక్కరలేదు ఇకముందు ప్రభుత్వ కార్యాలయములలో కూడా అన్ని వ్యవహారములు తెలుగులో జరుగవలసిన పరిస్థితి వస్తుంది ఇదివరకే మనవి చేశాను తెలుగులో మన వ్యవహారములు జరగవలసిన ప్రజలు కండి కట్టెగా ఒత్తిడి వచ్చేవరకూ చీనుకుటినట్లుగా ఊరుకొని, తీవ్రంగా ఆందోళన పూనగానే తెలుగు టైపు రైటర్లు పరిణమించి లేవనో, అవిద్యలో పుత్తిలైనవారు తగినంతమంది లభించడం లేదనో తెలుగులో వ్యవహారాండను జరిపించడానికి సిద్ధపడికింకా అలవాటు కాలేదనో, టైపు యంత్రాలు తగినన్ని దొరకడం లేదనో పాటుచెప్పి కాలయాపనం చేయడం వలన ప్రభుత్వానికి ప్రజలకూ చీకాకు కలగడమేగాని, ప్రయోజనమండదు. ఆంధ్రరాష్ట్రం వచ్చిందనే ఆనందం పూనూన్య ప్రజలకు కలగవలెనంటే ప్రభుత్వ కార్యాలయములనుండి వచ్చే ఉత్తర ప్రత్యుత్తరములు తెలుగులో ఉండడం కూడా అవసరం తెలుగు టైపురైటర్ నిర్మాణ ప్రయత్నం కూడా భాషాసాధ్యమంతో ప్రారంభమై వుండవలసింది రాష్ట్రోద్యమను వాయకులే విషయాన్ని గూర్చి ఆలోచించనైనా ఆలోచించవలసియుంటే 15 సంవత్సరాల క్రిందట శ్రీ శ్రీ పిఠాపురం యువరాజావారు తమ తల్లిగారి పేరుమీద "చిన్నమాంబాంధ్ర ముద్రాశిల్పిని" అను పేరుతో, అమెరికాలోని రాయల్ టైపు రైటర్సు మాన్యుఫ్యాక్చరింగు కంపెనీ వారి సహకారంతో తెలుగు టైపు రైటరును తయారు చేయించి తెప్పించినారు. తెలుగు గుణింతములో నున్న కష్టమవలన యీ యంత్రము పైన తగినంత వేగం రావడంలో కొన్ని చిక్కులు సహజంగా ఉండవచ్చును కాని తెలుగులో టైపు మెషీను లేని లోటైనను తీర్చేందుకు శ్రీ శ్రీ పిఠాపురం యువరాజాగారు కావించిన ప్రథమ ప్రయత్నాన్ని మనము హృదయపూర్వకంగా అభినందించవలసివున్నది అయితే యీ యంత్రాలు కొంతకాలం అందుబాటులో లేవనీ, ఇప్పుడవలే దొరకడం లేదనీ తెలుస్తున్నది అందువలన యీ విద్యలో ఉత్సాహవంతులు కొంతమంది కాగోరువారికి చాలా అశాభంగకరంగా ఉన్నది

ఈయంత్రముపైన ఇంకా వేగంగా పనిచేసేటందుకు తగిన మార్పులను అన్వేషించి "కీ బోర్డును" సంస్కరించవలెనని శ్రీ భావరాజు వీరరాజుగారు కూడా చాలా కృషి చేశారు ఇంకా కొంతమంది కూడా చేసివుండవచ్చును కాని ఆర్థిక లోపం వలన వారికృషి పూర్తిగా సఫలం కావడంకు విచారపడవలసి ఉన్నది ప్రభుత్వ కార్యాలయములలోని వ్యవహారమంతా ఇంగ్లీషులో నే జరపబడుతుండడం చేత, యీ తెలుగు టైపు మెషీనుల అవసరతయే ప్రభుత్వానికి కలిగినట్లు లేదు అందువలన వీరి అన్వేషణలో కాని, నిర్మాణంలో కాని, అభివృద్ధిలో కాని ప్రభుత్వం పట్టించుకొన్నట్లు లేదు ఇప్పుడు మ్యునిసిపాలిటీలలో జిల్లా బోర్డులలో బ్యాంకులలో, ఇన్సూరెన్సు కంపెనీలలో పారిశ్రామికాలయములలో వీటి అవసరత ఎక్కువగా కనిపిస్తున్నది కాని తగినన్ని యంత్రములు కాని యీ విద్యలో ఉత్తీర్ణులైన ప్రవీణులు తగినంతమంది కాని లభించడం లేదు కనుక ప్రభుత్వంవారు తెలుగు టైపు రైటింగు ప్రామాణిక యంత్రాన్ని నిర్మించేటందుకునూ, అందుకు తగిన శిక్షణాలయాలను, పరీక్షలను ఏర్పాటు చేయడమేగాక, అందులో ఉత్తీర్ణులైనవారికి మంచి వేతనములు నిర్ణయించవలసి ఉందనీ, తెలుగుభాష ఉచ్చారణలోనూ, గుణింతములలోనూ కలచిక్కులు తెలిసిన తెలుగు మంత్రులకు ప్రత్యేకం చెప్పవలసిన పనిఉండదని నా మనవి.

(స్వ వి)

ఇరాక్ ప్రధాని రాజీనామా

బాగ్దాద్, సెప్టెంబర్ 1: ఇరాక్ ప్రధాని జమీల్ మిడ్ ఫాయ్ నేడు ఫైజల్ రాజుకు తన రాజీనామా సమర్పించినట్లు అధికారవర్గాలు తెలియజేశారు

1957 లోగనే భూ సమస్య శాంతియుత పరిష్కారం

—జయప్రకాశ్ విశ్వాసం

ముదగాళు, సెప్టెంబరు 1: "1957 సంవత్సరములోగ దేశంలో భూమి పంపిణీ సమస్యను శాంతియుత ప్రోద్బలం ద్వారా పరిష్కరించుటయే భూదాన ఉద్యమం యొక్క ఉద్దేశ్యం" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు.

ప్రజా సోషలిస్టు వాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ తమిళనాడులో భూదానయజ్ఞ పర్యటన అనంతరం ఇవ్వాళ ఉదయం లెజిస్లేటర్ కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో మాట్లాడుతూ తమిళనాడు పర్యటన దేశంలో అతి ముఖ్యమైన సమస్యా పరిష్కారమునకు నీరు ఎంతో అవసరమో స్పష్టం అయింది భారతి దేశంలో నీటి విల్వ దివి యోగము గురించి ఉన్నతి స్థాయిలో పరిశోధన జరుగుట అత్యంతావసరమని నా భావం జాతీయ రక్షణ కార్యక్రమంలో నీటి సమస్యను పరిష్కరించుటకు కాల్వలు, బోదులు, రిజర్వాయర్లు చెర్వులు, ఉత్తరము నుండి దక్షిణమునకు నదులను కల్పుట ప్రధాన కార్యక్రమం వుండాలి కనుక కావేరిలను కలపాలని కలలు కనిన వారున్నారు వారిది పట్టి కలకాదు దేశంలోని నదులను ఒక దానితో మరొకటి కలపాలని వారి భావం ప్రజలలో ఉత్సాహము ప్రభుత్వ సహకారము కొద్దికాలంలో దేశాన్ని సందర్శించి మనమున మార్పుతెచ్చును. ఈ కలను నిజం చేసే ఊహ ఉత్సాహంగల ఇంజినీర్లు రాజకీయ నేతలు లాగలరని ఆశిస్తున్నాను" అని అన్నారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ తమిళనాడు భూదాన సమితి సమావేశకర్త శ్రీ జగన్నాథన్ లతో కలిసి పత్రికలలో అలు తమిళనాడులో పర్యటించి వచ్చారు ఈ పర్యటనలో యం 5218 05 ల భూమి, 26,868-1-6 వరదు, 843 బాగుల్లు, 24 ఎద్దులు, 209 పొరలు దానము లభించింది

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇంకా యిలా చెప్పారు:- "శ్రీ కామరాజ నాడార్ సహాయం లేకపోతే పర్యటన జరుపదమయ్యేదికాదు ఈ ఉద్యమంతో వారు సంబంధం పెట్టుకోవటమే ఈ ఉద్యమం పార్టీలకు అతీతమైందని స్పష్టమవుతున్నది భూమిని స్వీకరించటమే గాక ఈ పర్యటనవల్ల జాతీయత, పల నివక్షత తగ్గుతుంది కార్యసాధనకు ప్రజలను ఉన్ముఖం చేయుటకు ఈపర్యటన ఉపకరించింది దేశంలో ఉత్తరాన, దక్షిణాన పరస్పర విరుద్ధమైన ప్రకటనలవలన విరుద్ధమైన ప్రచారమువలన పని ఏమీజరగకుండా నిరుత్సాహం ప్రబలమవుతున్నది దీనికోసం ప్రారంభించిన భూదాన ఉద్యమం సత్ఫలితములిచ్చే ప్రజలను కార్యోన్ముఖులుగా చేయుటకు, ప్రజల మనస్సును నిర్మాణాత్మక మార్గములో పెట్టుటకు తోడ్పడి యెండి ఏరింపులైవున్న భూమిమీద చల్లటి జల్లులు పడ్డట్లువుంది

భూశాసనములను పరిరక్షించినట్లు చేయబడిన మార్పులకు సహకారం ఇస్తూ "తాము ఎవరిని పెదిరించలేదని బుద్ధిపూర్వకముగ కాకపోయినా సరిగా అర్థం చేసుకొని వ్యాఖ్యానించలేదని" శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అన్నారు

"భూదాన ఉద్యమము అల్లాటప్పా ఉద్యమం కాదు ఆర్థికసాంఘిక వ్యవస్థను మార్చుట ఈ ఉద్యమం యొక్క లక్ష్యం ఈ లక్ష్యసాధనలో ఎప్పుడు ఎక్కడా హింసకు తావుఇవ్వకూడదు అందువలన పెద్దమార్పులు జరగవని ఎవ్వరు అపోహపడకూడదు మార్పులు వ్యక్తి రక్షణ హింస, పరిణతి అనే మిషతో మార్పులను వ్యక్తిరక్షిస్తారు సాంఘిక, ఆర్థిక వ్యవస్థలోగల అంతరాలను తొలగించుటకు భూదానంకాని యెడల త్వరలో నే వీరు ప్రత్యక్షంగా దౌర్జన్యమును ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించదలచాను ఈ ప్రమాదంనుండి రక్షించుకోవా లనుకుంటే అటేవా రందరు విసోబాజీ అండ చేరాలి" అని జయప్రకాశ్ నారాయణ్ అన్నారు

ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఈ ఉద్యమంవల్ల కొనవలసిన రావచ్చును కాని అందుకోసం ఉద్యమం ప్రారంభించ కాలేదని సోషలిస్టు వాయకుడు అన్నారు

"భూదానకమిటీ భూమి సంస్కరణలు గురించి ప్రభుత్వానికి సూచనలు ఏమీచేయలేదు కాకపోతే ఈ ఉద్యమం కొనసాగుటకు మార్గాన్ని సుగమం చేయవచ్చును మ్యూతిరగతివారిని భూమిలో 1/6 వంతు ఇవ్వమని కోరాము. ఈ పని అయిన తరవాత ఉత్పత్తిని ఎక్కువ చేయుటకు కేంద్రీకరించి జరుగుతుంది అనేకదానములున్నా భూసమస్య ప్రధానమైంది కనుక ముందు భూదానమునకు ప్రాధాన్యం ఇవ్వబడింది ట్యూటికోరిన్‌లో ఒక మిత్రుడు తన 10 వేల విలువగల పేర్లను దానం చేశాడు ఇల్లాంటి దానం రావటం ఇదే ప్రథమం భూదానఉద్యమం భూసంస్కరణలను తీసుకొని వచ్చుటకు పత్రికి తీసుకొని వస్తున్నది హైదరాబాద్ లో ఒకవిలువకూడ ప్రతిపాదించ బడింది

భూదాన పుస్తకమంవల్ల కొనవలసులు చేయనప్పుడు గరష్ట ప్రమాణ నిర్ణయం పరిహారం చెల్లింపులాంటి అనేక క్లిష్ట సమస్యలు సులభముగ పరిష్కారమవుతాయి

బంజరుభూముల పంపిణీగురించి దరిమిలా పసాం బంజర్ల పంపిణీలవ అవసరమవతి తొలగదు అయినా బంజరు భూమికూడ అనుకున్నంత విస్తారముగ లేదు" అని అన్నారు

"స్వంతంగ కొనుగోలుచేసుకొనే మరో వృతి లేకుండా వున్న భూమిలేని వారికి ముందు భూమి ఇవ్వబడుతుంది తరవాతి ఏ గ్రామంలోవచ్చిన భూమి ఆ గ్రామంలో నివసించే భూమిలేనివారికి ఇస్తారు" అనికూడ జైప్రకాశ్ నారాయణ్ చెప్పారు

ఆంధ్రులకు ఏర్పడిన ఆపద

తమిళుల సహాయానికి రాజాజీ ఉద్బోధ

మధుర, ఆగస్టు 31: మిల్లు గుడ్డలు కొనవద్దనీ, చేనేత గుడ్డలు మాత్రమే కొనమనీ మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచార్యులవారు నేటి రాత్రి ఇక్కడ మధుర జిల్లా కాంగ్రెసు యాజమాన్యాన జరిగిన ఒక బహిరంగసభలో మాట్లాడుతూ ఉద్బోధించారు చేనేత పరిశ్రమవారులు పడుతున్న కడగండ్లు తాము మన్ను, తమ ప్రభుత్వమున్నూ కాగా గ్రహించినట్లు చెప్పారు వారి బాధలు ఎట్లా తీర్చడమా అన్న బాధ తమకు బాగా పట్టుకొన్నట్లున్నదనీ, తాము చేసిన మూడ పనులను శ్రేంద్ర ప్రభుత్వంవారు చెయ్యి చేసుకోనట్లున్నదనీ, మధుర వాసులు గనక తమ మాట విని మిల్లు గుడ్డలు కొనడం మానివేసి, తదితర ప్రజలకు ఒక దృష్టాంతం చూపేటట్టయితే ప్రజాభిప్రాయబలం ముందర భారతి ప్రభుత్వం మోకరిల్లి రక్షి ప్రభుత్వంచేసిన సిఫారుసులను అమలుపరచక తప్పదని కూడ ఆయన చాటారు.

నేట రేపట జరుగనున్న ఆంధ్రుల విడిపోకను గురించి ప్రస్తావిస్తూ, అచార్యులవారు రేపు చెప్పారు —

"తమిళులు, సహజ సంప్రదాయం మేరకు, ఆంధ్రుల హృదయాల్లో శోకపచ్చయలు గాని, పగకు రన్న భావాన్ని గాని పాటమరిల్లనీ పండా మెలగకోవాలి వారి యెడల ఎట్టి దురభిప్రాయ దురుద్దేశ్యాలు గాని తమకు లేవని తమిళులు కార్యరూపేణ ఆంధ్రులకు హామీ ఇవ్వాలి ఈ తరుణంలో ఆంధ్రులకుయావత్సహాయమూ చేయడం ప్రతి తమిళునికీ విధి కనివి ఎరుగని గోదావరి వరదలు రెండు జిల్లాల ఆంధ్రులకు అలవిమాలిన ఆపత్తు తెచ్చిపెట్టాయి ఈ వరద బాధితులకు సాయం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసి ఎంత మాత్రమూ పాలుపూలకుండా, ఎంతమాత్రమూ జాప్యం చేయకుండా సహాయ కార్యక్రమాలకు పూనుకొన్నది రాష్ట్ర ప్రభుత్వం వారి ఈ దర్య ఆంధ్రులకూ, అరవలకూ మధ్య సౌహార్ద్ర సౌమనస్యాల దోహదానికి ఎంతో తోడ్పడింది ఈ సౌహార్ద్ర సౌమనస్యాలు ఇలాగే కలకాలమూ ఉండిపోయేటట్లు తమిళులు చూసుకోవాలి పేరు పోయిన తరువాత ఆంధ్రులు కొన్ని కష్టాలకు అగ్గం అయితే కావచ్చు కాని, పరిశిష్ట రాష్ట్రంలోని వారి మాతృ రాష్ట్ర వాసుల అభ్యుదయ, సౌభాగ్యాలకు మనస్ఫూర్తిగా ప్రార్థిస్తూ ఉండాలి మన పొరుగు వారు కష్టాలలో ఉన్నప్పుడు మనం మిన్నకుండరాదు అటే నీతి మనం ఎన్నడూ వాంఛించదము. పొరుగువారు కష్టాలలో ఉంటే మనం సుఖంగా ఉండకలగడం కల్ల కాబట్టి ఆంధ్రులతోటి వ్యవహారాలలో సౌమనస్యంతో ప్రవర్తిస్తూ, ఆయా అట్టివారి నుంచి విడిపోయి వచ్చిన మన భాగం ఆంధ్రులలో లేకపోతేట్లు వర్తించి మనకు కావలసిన తమిళ సోదరులను అర్థిస్తున్నాను గోదావరి వరద బాధితుల సహాయ నిధికి విరివిగా విరాళాలు ఇచ్చి అదుకొమ్మని మధుర పౌరులకు మనవి చేస్తున్నాను"

కేరళ రాష్ట్రంలో దొంగనాణాల తయారీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: తిరువాంకూరు రాష్ట్రంలో దొంగనాణాల తయారు కుటీర పరిశ్రమగా సాగుతున్నట్లున్నదనీ, గడచిన రెండేండ్లలో దాదాపు 8 కోట్ల 40 లక్షల రూపాయల విలువ నాణాలు పట్టుబడ్డవనీ హోం మంత్రి కట్టూ ఇవ్వాళ ప్రజాసభలో చెప్పారు.

కొందరు ప్రభుత్వోద్యోగులకు కూడా ఇందులో చేయివున్నట్టు నిజమనీ అరాష్ట్రప్రతినిధి ఒకరుఅడగగా, దర్యాప్తు చేయిస్తామన్నారు అభివృద్ధి చెందినట్లూ, అత్యాధునికంగా వున్నట్లు కనిపించే ఈ రాష్ట్రంలో ఇటువంటివని ఇంత పెద్ద ఎత్తున జరుగడం విచారకరమనీ, ఈ నేరం చేసినట్లు ఋజువైనవారికి తీవ్రశిక్ష విధించాలనీ కట్టూ అన్నారు రాజస్థాన్‌లో దాదాపు 27 రూపాయల దొంగనాణాలు పట్టుబడ్డాయన్నారు

కాశ్మీర్ ముస్లిమ్ కాన్ఫరెన్సుసభ

లాహోరు, ఆగస్టు 31: జమ్మూ, కాశ్మీరు ముస్లిమ్ కాన్ఫరెన్సు జనరల్ కౌన్సిలు రెండు రోజులపాటు సమావేశం ఈ వేళ ప్రారంభమైంది

సెప్టెంబరు 18 న లాహోరులో ఆజాద్ కాశ్మీర్ వాయకుల, ఈజిప్టు ప్రచారకులనధి సమావేశపరచడానికి సభ నిర్ణయించింది. పాకిస్థాన్ ప్రభుత్వానికి చౌదరీ గులామ్ అబ్బాసుకు మధ్య జరగనున్న సంభాషణలద్వారా సభవారు వివిధసమస్యలను చర్చిస్తారు. కేంద్రమంత్రులతో కూడా చౌదరీ అబ్బాసు ఈ వేళ కరాచీకి బయలుదేరి వెళ్లాడు.

మరణ సుంకాల బిల్లులో రేట్లబిల్లు చేరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: మరణ సుంకాలరేట్లను నిర్ణయిస్తూ కింటటి వారం కాన్పరతిపాదించిన రేట్లబిల్లును మరణసుంకాలబిల్లులో కలిపివేయటానికి అనుమతికోరదలచినట్లు ఆర్థిక మంత్రి దేశ్‌ముఖ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.



లైఫ్‌బాయ్ సబ్బు

ప్రతిదిన మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును



కళాశాలల్లో కూడా విద్యాధ్యయన వ్యవధి తగ్గించడం మంచిది

రాజాజీ ప్రవేశపెట్టిన నూతన ప్రాథమిక విద్యావిధానంపట్ల కేంద్రమంత్రి గిరిగారి ప్రశంస

మదరాసు, సెప్టెంబరు 2: "విద్యా వేత్తలలో ఉత్తమోత్తములైన చక్రవర్తి రాజగోపాలాచారిగారు ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణ ఎంతయూ, యుక్తమైనది, హర్షణీయమైనది మూడు గంటలసేపు పాఠశాలల్లో విద్యాబోధ పై దృష్టిని లగ్నంచేస్తే చాలు కళాశాలల్లో విద్యాధ్యయన వ్యవధిని కూడా తగ్గించాలి వృత్తి విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలి నూతన విధానాన్ని బలపరిచే వారు, విమర్శించే వారు ఒక తోటపని రీతి ఉద్యోగ సమస్యను పరిష్కరించే రీతిని విద్యకు ఒక క్రొత్త రూపును కల్పించేటట్టు యత్నిస్తే పరిష్కారి మార్గం అసాధ్యం కాదు' అని భారత ప్రభుత్వ కార్మికశాఖామంత్రి శ్రీ వి వి గిరిగారు విన్నపాయంత్రం తొంబరం క్రయిస్తవ కళాశాలలో 'జాతీయత్వము' అనే హంశాన్ని గూర్చి మాటాడుతూ చెప్పారు ప్రిన్సిపాల్ రెవరెండ్ ఎ జె బి యిడ్ గారు సభికు అధ్యక్షుత వహించారు.

శ్రీ గిరిగారు తమ ప్రసంగంలో ఇల్లా చెప్పారు: "దేశంలో ప్రజలు ఆదర్శపౌరులుగా మెలగడానికి యువతీయువకులు తగు పునాదులు నిర్మించాలి ప్రతివ్యక్తి శిక్షణతో వ్యవహరిస్తే జాతి జీవితం శిక్షణా యుతం అవుతుంది ఇతర దేశాలలో జనాభా తక్కువై దేశసంపదభివృద్ధికి యంత్రాలను ప్రవేశపెడుతూంటే మన దేశంలో అధిక జనాభాసమస్య మనల్ని కలతపెడ్తోంది నిరుద్యోగులకు నిత్యభత్యాలిచ్చే పద్ధతి వారిలో సోమరితనం పురికొల్పుతుంది మన దేశ పరిస్థితులకు అనుగుణ్యంగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేపద్ధతిని అన్వేషించాలి"

"భారీ పరిశ్రమలను విస్తృతంగా నెలకొల్పినంత మాత్రాన నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదు పౌనంగు కమిషనువారు నిరుద్యోగసమస్య పరిష్కారానికి ఒక పథకాన్ని రచించారు. ఉదాహరణకు బీడీపరిశ్రమ కోటి లక్షలమందికి వృత్తిని కల్పిస్తోంది యంత్రాలు ప్రవేశపెడితే ఆర లక్షమందితో పనిఅయిపోతుంది అయితే కోటి లక్షలమందికి నిరుద్యోగం కల్పించే యంత్రాలు దేశంలో ప్రవేశపెటడం తోరిగిందికాదు మనది ప్రధానంగా వ్యవసాయకమైన దేశం ఎటిపోడు సుమా వ్యవసాయ దారులకు పనిఉండదు వారిక తీరిక కాలంలో పని కల్పించాలి వృత్తుల కల్పించినంతమాత్రాన చాలదు"

"మన దేశంలో ఉత్పత్తిఅయిన వస్తువులను దేశీయ క్రితో కొని మన స్వత్వం ఏర్పడాలి కుటీరపరిశ్రమలను ప్రోత్సహించడమేగాక ఆ ఎగుమతిని విడుదల చేయడానికి ప్రతిబోట ప్రదర్శనాలయాలను, విక్రయశాలలను స్థాపించాలి ప్రతిప్రాంతంలో ఒక "దయాలాబ్ గ్" అవతరించాలి దేశంలో ఉత్పత్తి అయ్యే వస్తువులకు తగిన విలామణి లభించేట్లు ప్రజలు, ప్రభుత్వము తో డ్పడాలి విద్యార్థులను గ్రామాలకు వెళ్లమని చెప్పడం ప్రతి వారికి ఈ రోజుల్లో ఒక జాలాకై పోయింది విద్యావంతులైన నిరుద్యోగులను గ్రామాలకు పొమ్మనడానికి ముందు గ్రామాలో వారు నివసించడానికి అనువైన పరిస్థితులను సృష్టించాలి"

"ఉద్యోగాత్మకాళాలు ఎక్కువగా ఉన్నప్పుడు యజమానులు అభ్యుదయ దృక్పథం కలిగిఉన్నవారిని పనిమంచి తీసేపద్ధతి కూడా యోగ్యాలి అంగబలం అవసరమైనచోట యంత్రాలన్ని వినియోగించే యత్నాలు విరమించాలి"

"ప్రతిఏడు పందొలాది వేలాది పట్టభద్రులను తయారుచేసే విద్యామందిరాలకన్న జీవితానికి లాభించే వృత్తి విద్యామందిరాలు మనకు కావాలి పైచదువులు చదువుకోలేని మెట్రిక్యులేట్లకు, పట్టభద్రులకు గూడా ఒక ఏడాది వ్యవసాయంలోను, కుటీర పరిశ్రమలలోను శిక్షణను గరపాలి నూత్న విద్యావిధానంలోని వివరాలు వాకు తెలియకపోయినా ఈ రాష్ట్రంలో రాజగోపాలాచారిగారు చేస్తున్న యత్నం నిరుద్యోగనివారణకు తోడ్పడగలదని నేను విశ్వసిస్తున్నాను పత్రికలుగా యువతీ యువకులు పఠించాలి మన హక్కులకు తోడు బాధ్యతలను, విధ్యుక్త ధర్మాలను గూడా మనం గుర్తించిన వారితో భారతదేశ ఉత్తమ పౌరులుగా ప్రపంచంలో మనం కీర్తిప్రతిష్ఠలను పొంది మన దేశానికి గొప్ప పేరును సంపాదించగలము

విద్యార్థిసంఘ కార్యదర్శి పి ఎం అబ్రహాంగారి అభినందనాలతో సభి ముగిసింది.

బొంబాయి మార్కెట్

బొంబాయి, సెప్టెంబరు 2 ఇవాళ బొంబాయి మార్కెట్ ధరలు ఈ విధంగా వున్నవి

పండి(100 తు)	158 0-0
బంగారం (1 తు)	87-7-0
వెండి	58-4-0
కలకత్తా ధరలు: —	156-10-0

88-4-0, 58-4-0

డెవలప్‌మెంటు డిప్యూటీ కార్యదర్శి

మద్రాస్తు సెప్టెంబరు 2: ఎస్ జి అప్పారావు వాయుడుగారు డెవలప్‌మెంటు డిపార్టుమెంటు డెప్యూటీ సెక్రటరీగా నియమింపబడినందున వారిస్థానే ఎ పోముసుందరంగారు అసిస్టెంటు సెక్రటరీగా నియమింపబడ్డారు.

ఆంధ్రరాష్ట్ర వ్యవహారాల ప్రత్యేకోద్యోగి శ్రీ త్రివేదిగారికిన్ని, ఆయన సతి శ్రీమతి కనుంజెక్ గారికిన్ని మద్రాసు గుజరాతీమండలివారు వుడ్‌లాండ్సు హోటలులో విందుచేసినప్పటి ఫోటో.

మొన్న 31 వ తేదీనాడు మద్రాసు కార్పొరేషన్ వారు తమకుగావించిన పౌరసన్మాన సభలో ప్రసంగిస్తున్న ప్రజా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్



సమితి జనరల్ అసెంబ్లీ ఎప్పటి సమావేశ సందర్భంలో సమితి యందు ఫ్రాన్సు శాశ్వత ప్రతినిధి హెచ్ నీహ్ పెకాట్ (మధ్య), ఫ్రాన్సు విదేశాంగ మంత్రి మారిస్ షూమన్ భారత ప్రతినిధియైన శ్రీ వి కె కృష్ణమీనన్‌తో సంభాషిస్తున్న దృశ్యము.

సర్వసంపదలతో విలసిల్లే ఆంధ్రరాష్ట్రం

దేశ అభివృద్ధికే దోహదం చేయగలదని కట్జూ

స్టేట్స్ కౌన్సిలులో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1: రాజ్యసభ ఇవ్వాళ ప్రజా సభ ఆమోదించిన ఆంధ్రరాష్ట్ర బిల్లును చర్చకు తీసుకొన్నది హోంమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ బిల్లును చర్చకు ప్రతిపాదిస్తూ క్రితం రాత్రే కృష్ణభగవానుని జన్మదినోత్సవం జరుపుకొని ఈ పూట ఒక నూతన రాష్ట్రోద్భవానికి సంబంధించిన బిల్లును చర్చించడం తమకు సంతోషం కలిగించిందనీ, ఇది చాలా శుభసూచకమనీ అన్నారు

ఆంధ్రులు చిరకాలంగా ఎన్నో కష్టాలు పాలుపడి ఈ రాష్ట్రాన్ని సాధిస్తున్నారు. ఈ రాష్ట్రావతరణకు వారికి సంబంధించినంతవరకు చాలా చారిత్రక ప్రాధాన్యముంది అనతి కాలంలో ఫలవాప్తి పందనున్న ఈ చిరకాలవాంఛితం ఆంధ్ర దేశీయుల సంపద్సౌభాగ్యాలు, పాపపోత్సాహాలూ చేకూర్చేదిగా పరిణమించగలదని ఆశిస్తాను భారతదేశం స్వతంత్రం అయినాకనే ఈ రాష్ట్రం ఏర్పడుతూండడం కూడా సంతోషకరం ఈ రాష్ట్రంలో అన్నిరకాల సంపదలు సమృద్ధిగావున్నాయి అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయి దేశంలో ఏ ఒక్క ప్రాంతం అభివృద్ధి అయినా దేశమంతటికీ ఆ ప్రయోజనం వుంటుంది కనక దేశమేఅభివృద్ధిచెందినట్టు, ప్రజాసభలో ఈ బిలుపై జరిగిన చర్చలో ప్రతి వారూ కూడా దేశం ఏకంగా వుండాలనీ దేశ బలానికి, అసలు దానివునికికూడా విఘాత అవసరమనీ అందరూ అన్నారు ఇతరులు కంటే ముందే మనం తేరాలనే తృష్ణ కంటే ఈ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశామనిగానీ, ఇది దేశకేంద్ర శక్తి దారితీస్తుందనిగానీ ఎవ్వరూ అనలేదు ఇక్కడకూడా ఎవ్వరూ అనరని ఆశిస్తాను ఏమంటే మనం అనవసరంగా భారతదేశంపట్ల, ముందు తరాల వారిపట్ల గొప్ప అపచారం చేసినవారమవుతాము 'పుపర్వీభిజన, పుపర్వీ వస్త్రీకరణవల్ల క్రొత్తబలం వచ్చేటట్లుంటే మన చిన్న చిన్న కొసవ సభిలవల్ల ప్రజాస్వామ్యం పటష్ఠంగా పనిచేయగలిగే టట్లుంటే మనం అప్రకారం చేస్తాము ప్రజావాణి మరింత బాగా వ్యక్తం అయి, తమ వ్యవహారాలను చక్కబెట్టుకోవడంలో తాము ఎక్కువ శ్రద్ధాసక్తులు చూపే అవకాశం ప్రజలకుండాలి మంత్రులు, ప్రతినిధులు ప్రజల సేవకులు, అని కట్జూఅన్నారు

బళారిని గురించి ప్రస్తావించి న్యాయమూర్తి మిశ్రాఅంటే విస్వాసీకరణకు నిర్ణయాన్ని నికరంగా ఎంతాఅన్నారు బిల్లులో శాస్త్రీయ రాజధానిగురించి పేర్కొనకపోవడం కూడా గురించి వివరిస్తూ రాజధానిని నిర్ణయించుకోవలసింది నూతన రాష్ట్ర ప్రజలే అన్నారు ప్రస్తుతానికి మద్రాసు శాసనసభలోని ఆంధ్రప్రజల నిర్ణయం మేరకు కర్నూలులో ఏర్పాటు జరుగుతున్నదన్నారు

సభ ముగిసే వేళకు కట్జూ ప్రసంగం పూర్తికాలేదు.

కాశ్మీర్ జనవాక్య సేకరణపై ఒప్పందం

నెహ్రూ తప్పక అమలుపరచగలరని

పాకిస్తాన్ ప్రధాని మహమ్మదల్లీ విశ్వాసం

కరాచీ, సెప్టెంబరు 1 కాశ్మీర్‌లో స్వేచ్ఛాయుత జనవాక్యసేకరణ సందర్భంగా ఇటీవల చేసుకొన్న ఢిల్లీ ఒప్పందాన్ని తు. చ తప్పకుండా అమలుజరిపితే భారత-పాకిస్తాన్ దేశాల సంబంధ బాంధవ్యాలలో నూతన శకం ఉదయం కాగలదని తాము, నెహ్రూ అభిప్రాయపడుతున్నట్లు పాకిస్తాన్ ప్రధానమంత్రి మహమ్మదల్లీఅన్నారు

మహమ్మదల్లీ ఈరాత్రి తిమ్మరూపంవారీ, రేడియోప్రసంగంలో ఈప్రకటన చేశారు ప్రసంగం దాదాపు అంతా కాశ్మీర్, భారతపాకిస్తాన్ సంబంధ బాంధవ్యాలకు సంబంధించివుంది

తాము ఢిల్లీలో నెహ్రూను కలుసుకోవడానికి దారితీసిన కాశ్మీర్ సంఘటనలను జ్ఞప్తికితెచ్చి మహమ్మదల్లీ ఇలా అన్నారు: పండిత జవాహర్‌లాల్ నెహ్రూ రాజనీతి నేతృత్వంలో వారు బలీయమైన విశ్వాసంవుంది మేముభయులమూ, రెండు దేశాల ప్రతినిధులుగా, చేసుకొన్న ఒప్పందాన్ని ఆయన పూర్తిగా పాటస్తారనే విశ్వాసం కాశ్మీర్‌లో స్వేచ్ఛాయుత జనవాక్యసేకరణకు సంబంధించిన మా ఒప్పందాన్ని తు చ తప్పకుండా అమలుజరిపితే ఉభయ దేశాలమధ్య నూతన స్నేహశకం ఉదయించగలదని మేముభయులమూ అభిప్రాయపడుతున్నాము

మహమ్మదల్లీ ఈ ప్రసంగంలో నాలుగు అంశాలు తేల్చిచెప్పాడు: (1) కాశ్మీర్ సమస్య విషయంలో పాకిస్తాన్ ప్రభుత్వంలో పొరుపులు లేవు పాకిస్తాన్ భారతదేశానికి తన ఆశక్తతను చూపలేదు (2) కాశ్మీర్ సమస్యను భద్రతామండలినుంచి ఉపసంహరించే ప్రశ్నే లేదు (3) కాశ్మీర్ ప్రజలకు స్వయం నిర్ణయ హక్కును సమర్పార్థించే విషయంలో ఢిల్లీ ఒప్పందాన్ని అమలుపరచటానికి పాకిస్తాన్ మాట ఇచ్చింది ఆ మాటపై నిలుస్తుంది (4) రక్షణబలగాల తగ్గింపును విలపలసిందిగా ఉత్తరువులు జారీ అయాయి

ఆయన ఇల్లా అన్నారు: దురదృష్టవశాత్తూ ఢిల్లీ ఒప్పందం అంతిరార్థాన్ని గురించి భిన్నపడతాయి వార్తలు ఊహాగానాలయాయి ఆ ధారపడిన వ్యాఖ్యలమూలంగా ప్రజల మనస్సులలో గందరగోళం కలిగింది అసలు సమస్యలను అన్యవిషయాలు అడుగుపడ వేళాయి ఫలితంగా ఢిల్లీ ఒప్పందం ద్వారా మనం ఇదివరలో భద్రతామండలి ఆధ్వర్యాన చేసుకొన్న ఒప్పందా లన్నింటినీ తుంగలో తొక్కామనీ, కాశ్మీరు విషయంలో సుప్రవాదాన్ని బలహీనపరచే రాయితీలు నేను ఇచ్చానని కొందరికి అపోహ కలిగింది జనవాక్య నిర్వహణాధికారి నియామకానికి గడువు నిర్ణయించడము ఆ గడువులోగా ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో ప్రధానులకు సహాయపడడానికి కమిటీలను ఏర్పాటు చేయడం మనహాయించి మరేవిషయానికీ నేను ఒప్పుకోలేదు అడ్మిరల్ నిమిట్జ్‌ని తదిలపేయడానికీ, అతని స్థానే మరొకరెవరినో నియమించడానికి నేను ఒప్పుకొన్నానని వచ్చి పూర్తిగా నిరాధారం

నెహ్రూ జవాబుపై మంత్రిమండలి చర్చ

పాక్ మంత్రిమండలి ఇవ్వాళ సమావేశమై, తమ విజ్ఞాపికకు, పండిత నెహ్రూ పంపిన జవాబుపై చర్చ జరిపారు

బర్మా ప్రయాణీకులకు సౌకర్యాలు

శ్రీ గోపాల కృష్ణయ్యగారికి భారత ప్రధాని హామీ

పత్తిపల్లి ఆగస్టు 29 బర్మా ప్రయాణం కోసే ఆంధ్రులు ఇదివరలో విశాఖపట్నం, కాకినాడ రేవులలో ఒడలెక్కి వెళుతుండేవారు. గత కొన్నాళ్లుగా దేశ సంవత్సరాల నుంచి ప్రయాణీకులను తీసికొనిపోయే స్టీమర్లు విశాఖపట్నంలోగాని, కాకినాడలో గాని ఆగడంలేదు అందువలన ఈ ప్రయాణీకులందరూ ఇటు మద్రాసు గాని, అటు కలకత్తాగాని వెళ్లవలసిన అవసరం ఏర్పడి అదట పెలల తిరుపడి సీమరు కొరకై వేచియుండి జాపాపడవలసివస్తున్నారు ఈవిషయంవిషయంగా క్రియాశీలురు వామిలాల గోపాలకృష్ణయ్య, గొల్లు లచ్చన్న, తెన్నేటి విశ్వనాథం మోటూరు హనుమంతరావు యం వెంకట సుబ్బారెడ్డి ప్రభృతులు ఇరువదిమంది విశాఖ కాకినాడలలో తిరిగి స్టీమరుఆగే సౌకర్యం కేయవలసి నదిగా ప్రధాని పండిత నెహ్రూగారికి వ్రాయగా ఈవిషయాన్ని గురించి సంబంధిత అధికారులు తీసికి వెడుతుని ఇండియా ప్రధాని దగ్గరనుండి నిన్న శ్రీ వామిలాల గోపాలకృష్ణయ్యగారికి జవాబు వచ్చింది. (స్వ వి)

సత్తెనపల్లి మేజరు పంచాయతీ ఎన్నికలు

సత్తెనపల్లి, ఆగస్టు 29 పది సంవత్సరాల అనంతరం సత్తెనపల్లి మేజరు పంచాయతీ బోర్డు ఎన్నికలు ఆగస్టు 28 వ తేదీన జరిగి ఈక్రింది వారు అధిక వోట్లతో ఎన్నికైనారు అధ్యక్షులు డాక్టర్ శ్రీ చతుర్వేదుల సీతారామశాస్త్రిగారు సభ్యులు (రాయితులు) షేక్ బిక్రిసాహెబ్, అంకాళ అంజనేయులు, డాక్టర్ దిగళ్ళ భద్రిరాజు, ప్రథిల రాధాకృష్ణమూర్తి, అమ్మిశెట్టి పెద చంద్రయ్య, షేక్ నూర్‌భాష్ మస్తాను, షేక్ మదీనా సాహెబ్, డాక్టర్ పయ్యాడ భాసిం, తోట జానకిరామయ్య, పసుపులేటి కోటేశ్వరావు, చిన్నం వెంకటేశ్వర్లు, జంకా లక్ష్మీనారాయణ జంకా వెంకటేశ్వర్లు, దోకిపర్ల మందిగారలు - వారు స్థానములకు మరణ అన్నిటికి తీవ్రమైన పోటీలు జరిగినవి అధ్యక్షులుగా ఎన్నికైన పీతారామశాస్త్రిగారిని పూలమాలలు వైచి అభినందించారు ఈ సందర్భంలో పూర్ణకుంభ జరిగింది

మదరాసు ధరలు

మదరాసు, సెప్టెంబరు 2:

బంగారం-వెండి పేటెంటుధ్యాన్యం 1 కంటకు పవరాను 1-8 ఎడ్వర్టుబొమ్మ పేల్పుటాక్సుతో పాటు	రు. 58-12-0
పెట్టాబంగారు తులం	రు 88 6-0
యూప బంగారు	రు 87-0-0
పీనువండి తులం100 కి రెడి	156 8-0
చిల్లర ధర	రు. 1-10-0

పెరుశనగ:

(561 పౌ॥ 1-8 ఎక్సుబోర్డు గిడ్డంగులు మెడిసన్- సేల్సుటాక్సుతో పాటు) "పక్కా"	రు. 225-0 0
పెరుశనగనూనె ఎక్సు పెక్టర్ (500పౌ) రెడి చిల్లరధర	విలో8% రు 452 9-0
పెంకాయనూనె (87½ శాతములు కలవి)	
అంబుమార్కు	రు. 82-0 9
ఎం ఎస్ బ్రాండ్ తుత్తా	82-0 9
రాజా బ్రాండ్	రు. 81-12-9

తిరుపతి దం

500 పౌనులు గల బాటిల్ ఒకటికి తిరుపతూరు	రు 815-0-0
నీలూరు జూపిటర్ బ్రాండ్ 87½ పౌ	28-8-9
నీలం లోటస్ జ్యూస్ బ్రాండ్ 87½ పౌ	24 0-9

మ ర్కె ట్లు

పొరి కొమ్మూరు పొమ్మర్లపోట ఉయ్యూరు	రు 97-0 9
	96-0 9

హైదరాబాద్ మార్కెట్ ధరలు

(పట్లయిదారు సుబ్బారావుయ్యగారి వెంకటేశం)

హైదరాబాద్, సెప్టెంబరు 2:

బంగారం తు 1-8	87-7-0
వెండి 100 తు.	154-4-0
పసుపుపల్లా	8109-0-0
పెసలు	38-12-039-41-0
కందులు	43-0-48-0-0
మినుములు	5 57-8-0
లంకెలు	6 8-0 49
ఉలవలు	[illegible]
కందిపప్పు పెద్దది	[illegible]
కందిపప్పు చిన్నది	[illegible]
పెసరపప్పు	[illegible]
మినప పప్పు	[illegible]
పెరుశనగపప్పు	1 [illegible]
ఆముదాలు	F4 0 0-[illegible]
చింతపండు	110 0-0-126
మిర్చి	250-0-0-850
కుసుమలు	50-4-0-54
ధనియాలు	8-8-0-9-0
ఆవాలు	10-12-0-11-0
ఉల్లిగడ్డలు	20 0-0-38-8-0
నువ్వులు	110-120-0-0



Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty St, Madra